

www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 4 - 2 - 2025 | సంపుటి : 21 | సంచిక : 167
Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam
పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

# వైభవంగా ఆస్కారుల పండగ

**ఆనోరా మూవీకి అవార్డుల పంట**
**అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక**



**లాస్‌ఎంజిల్స్, (నినాదం):** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది.'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు.



➤ 2వ పేజిలో..



➤ 2వ పేజిలో..

## ట్రంప్ ప్రకటనతో ఊపు

**క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.26 లక్షల కోట్లును చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వ్యులుగా ఉంచాలనుకొంటున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. ఈమేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ క్రిప్టో వ్యూహాత్మక రిజర్వ్యులు ఏర్పాటుచేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు.

- వాషింగ్టన్, (నినాదం)

## వైసీపీకి బిగ్ షాక్..

**ఆ జీవో రద్దుపై లోకేశ్ కీలక సమావేశం**



**అమరావతి, (నినాదం):** వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.117(GO No. 117) విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికేందుకు రంగం సిద్ధం చేస్తోంది. అంతేకాదు ఇందుకు ప్రత్యామ్నాయం తీసుకొచ్చేందుకు పాఠశాలల విద్యా శాఖ కూడా అవసరమైన ప్రక్రియను మొదలు పెట్టింది. ఇందులో భాగంగా సహ్నాహక మార్తదర్శకాలపై ఉత్తర్వులు విడుదల చేసింది. వీటి ఆధారంగా రాబోయే 2 నెలలు పాటు క్షేత్రస్థాయిలో మరోసారి అధ్యయనం చేయాలని, అనంతరం ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని నిర్ణయించింది.

## అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా.. బొత్స



➤ 2వ పేజిలో..

మూడు రాజధానిలనేది ఆ రోజుకు తయ విధానం అని, రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్?లో మాట్లాడుతూ అధికార పార్టీ సభ్యులు రాజకీయ లబ్ది కోసం మాట్లాడారని అన్నారు.

- అమరావతి, (నినాదం)

## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

**జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం**
**తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**



**చెన్నై, (నినాదం):** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్య వసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్ర మంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు.

## విచారణకు డుమ్మా..

**హాజరు కాని డీఐజీ**
**సునీల్ కుమార్ నాయక్**



**ప్రకాశం జిల్లా, (నినాదం):** నరసాపురం మాజీ ఎంపీ , ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసు లో అప్పటి సీఐడీ డీఐజీ గా పనిచేసిన సునీల్ నాయక్ ఒంగోలు ఎస్పీ కార్యాల యంలో విచారణకు హాజరుకాలేదు.
2 విచారణకు హాజరు కాకపోవడంపై కనీసం సమాచారం కూడా ఇవ్వలేదు. సోమవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని సునీల్ కుమార్‌కు ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

## బాబు పాలన టిడిపికా... ప్రజలకా?



**లోకేశ్‌ను సిఎం చేసే యత్నంలో బాబు**
**మండిపడ్డ వైకాపా నేత**
**తాటిపర్తి చంద్రశేఖర్** 2

# అన్ని స్కూళ్లలో ప్రహరీల నిర్మాణం

**3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం**
**మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ**
**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం**

రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్యానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహారీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీను పూర్తిచేయా లంటే 3వేల కోట్లు అవుతుంది.

- అమరావతి, (నినాదం)



మనబడి– మనభవిష్యత్తు, ఉపాధి హమీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తు న్నాం. అన్ని కాలేజీలకు, పాఠశా లల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు.దీనికి ఓ ప్రత్యమ్నా యంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకు వచ్చే జీవో ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చా యి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటా రని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు.

> 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌళిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టివీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం.

మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మె ల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

## వల్లభనేని వంశీకి 17 వరకు రిమాండ్



**విజయవాడ, (నినాదం):** విజయవాడ సబ్‌జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండ్ను కోర్టు ఈనెల 17 వరకు పొడిగించింది. ఈకేసులో సీఐడీ పోలీసులు పీటీ వారెంటును దాఖలు చేశారు. ఇదే కేసులో జైలు నుంచి వంశీని వర్చువల్‌గా కోర్టులో ప్రవేశపెట్టారు. గన్నవరం టీడీపీ కార్యాల యంపై దాడికేసులో వంశీ ఏ71గా ఉన్న విషయం తెలిసిందే. రిమాండ్‌లో ఉండగానే ఆయనపై పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. హైకోర్టు కూడా ఆయన బెయిలు పిటిషన్‌ను కొట్టివేసింది.

## గంజాయి నిర్మూలనకు ఈగల్ వ్యవస్థ

**గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా గంజాయి సాగు, రవాణా**

**11వేల ఎకరాల నుంచి వంద ఎకరాలకు నియంత్రణ**
**ఈగిల్‌తో నిర్మూలనకు నిరంతర కృషి: అసెంబ్లీలో హోంమంత్రి అనిత**





గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.ఎపిని గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వాపోయారు. దీంతో యువత గంజాయి మత్తులో భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుం టున్నారని ఆవేదన చెందారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు.

- అమరావతి, (నినాదం)

*గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. '11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు*

➤ 2వ పేజిలో..

## ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ దిశగా ముందడుగు

**గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం**
**ప్లాంట్ నిర్వాహకులతో సీఎం చంద్రబాబు**

➤ 2వ పేజిలో..



మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఈ ప్లాంట్ నిర్వాహకులతో పాటు ప్రముఖులతో సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. దీనికి సంబంధించిన వీడియోను సీఎం తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## గుజరాత్‌లో మోడీ పర్యటన

**గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ**



**గాంధీనగర్, (నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

➤ 2వ పేజిలో..

## చికెన్ మేళాకు ఎగబడ్డ జనం

**పోటీపడి చికెన్ వంటకాల ఆరగింపు**



**రాజమండ్రి, (నినాదం):** బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు రాజమండ్రిలో చికెన్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. చికెన్ వంటకాలు తినడానికి నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. మేళాలో వివిధ రకాల చికెన్ వంటకాలను ఏర్పాటు చేశారు. చికెన్ వంటకాలను ఆరగించడానికి నాన్ వెజ్ ప్రియులు ఎగబడ్డారు. చికెన్ హోల్ సేల్ అండ్ రిటైల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి ఆజాద్ చౌక్ సెంటర్లో ఈ చికెన్ మేళాను ఏర్పాటు చేశారు. చికెన్ 100 డిగ్రీల వేడిలో ఉడికించి తింటే బర్డ్ ఫ్లూ మనిషికి వచ్చే అవకాశం లేదని తెలియజెప్పడానికి ఈ మేళా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్, గుడ్ల అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిందని నిర్వాహకులు ఆవేదన చెందారు. పౌల్ట్రీ రంగానికి అపార నష్టం వాటిల్లిందని అన్నారు. చికెన్ మేళాకు అనూహ్యస్పందన రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చాలామంది చికెన్ తినడం మానేశారు. అయితే ప్రజలు [illegible]తం కోడి మాంసం, గుడ్లు ఎలాంటి సందేహం లేకుండా తినొచ్చని అధికారులు చెబుతున్నారు. వైరస్ 75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద చనిపోతోందని.. ఇంట్లో గుడ్లు, మాంసాన్ని 100 సెంటిగ్రేడ్ వరకు ఉడికిస్తాం కాబట్టి తినటంతో ఎలాంటి సందేహం లేదని అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల గుంటూరులోనూ చికెన్ మేళాకు ప్రజలు ఎగబడ్డారు. హైదరాబాద్‌లోనూ ఇదే పరిస్థితి . చికెన్ తినడం వల్ల బర్డ్‌ఫ్లూ రాదని ఫ్టౌ లీయజమానులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ మహిళా కార్యకర్త
# హిమాని నర్వాల్ హత్య

**సిట్ దర్యాప్తు వేగవంతం: ఒకరి అరెస్ట్**

**న్యూఢిల్లీ, (నినాదం):** కాంగ్రెస్ మహిళా కార్యకర్త హిమాని నర్వాల్ (23) హత్య కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. మార్చి 1న రోహ్‌తక్-ఢిల్లీ హైవేలోని బస్టాండ్ సమీపంలో సూట్‌కేస్‌లో నర్వాల్ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఈ కేసు దర్యాప్తు కోసం హర్యానా ప్రభుత్వం..సిట్ ఏర్పాటు చేసింది. ఇక రంగంలోకి దిగిన సిట్ బృందం.. సోమవారం ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఝజ్జర్‌గా గుర్తించారు. నిందితుడు నర్వాల్‌కు పరిచయం ఉన్న వ్యక్తేనని పోలీసులు తెలిపారు. అయితే హత్యకు గల కారణాలను తెలుసుకునేం దుకు నిందితుడిని.. పోలీస్ కస్టడీ కోరతామని సిట్ తెలిపింది. ఇద్దరి మధ్య వ్యక్తిగత ఘర్షణ ఉన్నట్లుగా పోలీసులు అను మానిస్తున్నారు. నర్వాల్.. రోహ్‌తక్‌లోని విజయ్ నగర్‌లో నివసిస్తోంది.శనివారం రోహ్‌తక్ జిల్లాలో సూట్‌కేస్‌లో ఆమె మృతదేహం దొరికింది. శరీరంపై గాయాలు ఉన్నట్లుగా పోలీసు లు గుర్తించారు. ఇదిలా ఉంటే హంతకులను అరెస్ట్ చేసే వరకు దహనం చేయమని బాధితురాలి తల్లి కన్నీటి పర్యంతం అయింది. కాంగ్రెస్‌లో తమ కుమార్తె ఎదుగదలను ఓర్వలేకే ఈ హత్యకు పాల్పడ్డారని బాధితురాలి తల్లి సవిత పేర్కొంది. తమ కుమార్తె.. పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తుందని.. రాహుల్ గాంధీ జోడో యాత్రలో కూడా చురుగ్గా పాల్గొందని గుర్తుచేసింది. పార్టీ కోసం తమ కుమార్తె జీవితం అంకితం చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది.

## వైసీపీకి బిగ్ షాక్..

**ఆ జీవో రద్దుపై లోకేశ్ కీలక సమావేశం**

అయితే టీచర్ల బదిలీల విషయంలో ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే ముసాయిదాను అందుబాటులోకి తెచ్చింది. మే 31 నాటికి ఎనిమిది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న టీచర్లు, హెడ్ మాస్టర్లు తప్పనిసరిగా బదిలీ కావాలని ముసాదాలో ప్రభుత్వం ఆదేశించింది. రెండేళ్లు సర్వీస్ ఉండే వాళ్లు అభ్యర్థన చేసుకుంటేనే బదిలీ ఉంటుందని తెలిపింది. అభ్యర్థన చేసుకోకపోతే బదిలీ నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది. ఈ నెల 7వరకూ వెబ్ సైట్ ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు విద్యా శాఖలో సంస్కరణలు చేపట్టేందుకు మంత్రి నారా లోకేశ్ దూకుడు పెంచారు. ఈ మేరకు ఎమ్మెల్యేల నిర్ణయం తెలుసుకుంటున్నారు. అమరావతి లో సోమవారం ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. జీవో నెంబర్ 117 ఉపసంహరణ, టీచర్ల బదిలీలపై ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయం తీసుకుంటున్నారు.

## అయోధ్యలో
## చెప్పల తొలగింపు సమస్య

**అయోధ్య, (నినాదం):** ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా భక్తుల రద్దీ అయోధ్యను కూడా తాకడంతో స్థానిక నగర పాలికకు గత నెల రోజులుగా గుట్టలుగా పేరుకుపోతున్న చెప్పుల తొలగింపు పెద్ద సమస్యగా మారింది. ప్రతిరోజూ లక్షల సంఖ్యలో భక్తులు విడిచిపెడుతున్న పాదరక్షల తరలింపునకు అధికారులు ప్రొక్లెయిన్లు, ట్రాలీలను వాడాల్సి వస్తోంది. ఆలయంలోకి రాక, పోకల నిబంధనలు మార్చడమే ఈ సమస్యకు కారణం. ఆలయ ప్రవేశంలో ఉన్న మొదటి గేటు వద్ద భక్తులు చెప్పులు విడిచిపెడతారు. గుడి లోపల దాదాపు అర కిలోమీటరు మేర ఉన్న వృత్తాకార మార్గాల్లో తిరిగి, దర్శనానంతరం మళ్లీ అదే గేటు నుంచి ఇదివరకు బయటకు వెళ్లేవారు. నెల రోజులుగా విపరీతమైన రద్దీ ఉండటంతో 3వ నంబరు గేటు నుంచి బయటకు పంపుతున్నారు. మళ్లీ మొదటి గేటు వద్దకు వచ్చి చెప్పులు తీసుకోవాలంటే అయిదారు కిలోమీటర్లు నడవాలి. దీంతో చాలామంది వట్టికాళ్లతోనే వెళ్లిపోతున్నారు. ఇదే అసలు సమస్యకు కారణమయ్యింది. చెప్పుల కోసం వెనక్కి వచ్చే ఓపిక లేక చాలామంది వెనుదిరిగి పోవడంతో చెప్పులు గుట్టలుగా పేరుకు పోతున్నాయి. వీటి తొలగింపు సమస్యగా మారింది.

## బాలయోగికి మంత్రి లోకేశ్ నివాళి



**అమరావతి, (నినాదం):** దేశంలోనే అత్యున్నతమైన లోక్ సభ తొలి దళిత స్పీకర్‌గా సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డ, టీడీపీ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి అని మంత్రి నారా లోకేశ్ నివాళి అర్పించారు. బాల యోగి వర్ధంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి అని, సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాలయోగి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పునరంకితం అవుదామని మంత్రి లోకేష్ పిలుపిచ్చారు.

## గంజాయి నిర్మూలనకు ఈగిల్ వ్యవస్థ

గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని మంత్రి అనిత వివరించారు. గంజాయి సాగు 11 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు వచ్చిందని, ఇంకా పూర్తి స్థాయిలో అరికడతాం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'గంజాయిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ గంజాయి అరికట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. స్కూల్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని, జిల్లా వారీగా వర్క్ షాప్స్ జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి రూపం మార్చుకుంది. డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోంది. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**40 వేల 336 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశాం**

**ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం**

**అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి సమాధానం**



**అమరావతి, (నినాదం):** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ఏపీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి పలువురు సభ్యుల ప్రశ్నలపై మాట్లాడారు. ఈప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం. 22 వేల 709 కనెక్షన్‌లు రైతులకు ఇచ్చి వినియోగంలోకి తెచ్చాము. 69వేల 70 కనెక్షన్‌లు పెండింగ్‌లో ఉంటే మరో 20 వేలు మంజూరుకు అనుమతి ఇచ్చాము. పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈరాష్ట్రప్రభుత్వం చేయడుతుంది అనగానే.నాలుగున్నర లక్షల కనెక్షన్‌లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే పిర్యాదు చేసి వివరాలు ఇస్తే తక్షణమే ఇరా కొత్తవి ఇస్తాం. అన్‌రెస్ట్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్లను ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కం లకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్ ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

**ఆనోరా మూవీకి అవార్డులు పంట**

**అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక**



**లాస్‌ఏంజిల్స్, (నినాదం):** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డు లను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ..'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు.ఇక'ఏ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలు చుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమోడలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా -2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌నూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

## కొత్త దంపతులు త్వరగా
# పిల్లలను కనాలి

'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ దిశగా ముందడుగు

దేశంలో క్లీన్ ఎనర్జీ భవిష్యత్తు కోసం ఆంధ్ర ప్రదేశ్ ఒక ధైర్యమైన దృష్టిని కొనసాగిస్తుంది. ఈ రోజు తిరు పతిలో మొట్టమొదటిసారిగా గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను ప్రారంభిం చాను.హీరో ఫ్యూచర్ ఎనర్జీస్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ద్వారా ప్రారం భించబడిన ఈ మార్గదర్శక ప్రాజెక్ట్ పారిశ్రామిక అవసరాల కోసం గ్రీన్ హైడ్రోజన్‌ను LPG/ PNGతో మిళితం చేస్తుంది. ఇది పారిశ్రామిక డీకార్బనైజేషన్‌లో గణ నీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ చొరవ భారతదేశం క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్ కోసం కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది. స్కేలబుల్, స్థిరమైన పరిష్కారాల సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుం ది. ఈ ప్రాజెక్టు విజయం గాజు, ఉక్కు, పెట్రోకెమికల్స్, రసాయనా లు వంటి పరిశ్రమలకు విస్తృతమైన అవస్థా పన మరమ్మతుల అవసరం లేకుండా హైడ్రోజన్ ఆధారిత పరి ష్కారాలను స్వీకరించడానికి బ్లూప్రిం ట్‌ను అందిస్తుంది. ఈ మైలురాయి స్వర్ణాంధ్ర విజన్ 2047కి అనుగుణంగా దేశం హరిత ఇంధన విప్లవా నికి నాయకత్వం వహించాలనే మా నిబద్ధతను కూడా ప్రతిబింబిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ఆ దిశగా ఒక సాహ సోపేతమైన ముందడుగు వేసింది, దీని లక్ష్యంతో 160 GW పునరు త్పాదక ఇంధన సామర్థ్యం, తదుపరి విలువ సుమారు8బిలియన్ డాలర్లు. 5సంవత్సరాలు.

దాని వ్యూహాత్మక తీర ప్రయోజనాలు, లోతైన సముద్రపు ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్, పరిశ్రమ-స్నేహపూర్వక విధానాలతో, ఆంధ్రప్రదేశ్ దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లకు అనుగు ణంగా గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతు లకు గ్లోబల్ హబ్‌గా మారడానికి సిద్ధంగా ఉందని సీఎం తన అభిప్ర యాన్ని ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# చరిత్రలో నిలిచిపోతుంది..

**జనసేన సభపై టాలీవుడ్ ప్రొడ్యూసర్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**పిఠాపురం, (నినాదం):** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభపై టాలీవుడ్ ప్రొడ్యూసర్ బన్నీ వాసు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమా ట్రైలా ర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన ఆయన జనసేన సభ గురించి మాట్లాడారు. 'పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగబోయే తొలి సభ కావడంతో అందరం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఈ సభ చరిత్రలో నిలిచి పోయేలా ఉంది. పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణాన్ని క్రియేట్ చేస్తుంది. నాకు సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించారు. వందశాతం నాకు అప్పగించిన బాధ్యతలు పూర్తి చేస్తా. సభను సూపర్ డూపర్ సక్సెస్ చేసేందుకు కృషి చేస్తా.. కాకినాడ జిల్లా వ్యాప్తంగా సభకు సంబంధించిన విషయంలో ఒక వైబ్ అయితే క్రియేట్ అయింది' అని బన్నీ వాస్ చెప్పుకొచ్చారు.వచ్చే మార్చి 14వ తేదీన పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించబోతున్నారు. ఇటీవలే సభా ప్రాంగణం వద్ద వేదిక నిర్మాణం పనులను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గం, ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీ సభ్యులతో కలసి పనులకు శ్రీకారం చుట్టారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య భూమి పూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం తర్వాత నిర్వహిస్తోన్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్తుంది. రాష్ట్ర ప్రజానీకానికి అద్భుతమైన భవిష్యత్తు ఉండేలా జనసేన పార్టీ మీ వెంట ఉంటుందనే నమ్మకం కల్పించేలా ఆవిర్భావ సభ పండగలా నిర్వహిద్దామని నాదెండ్ల మనోహర్ వివరించారు.

# ట్రంప్ ప్రకటనతో ఊపు

**క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు**

ఈ రిజర్వుల్లో ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్ (సోలాన,), ఏడీఏ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్‌కాయిన్, ఎథర్‌ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిటోలపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసిన సమయం లో కాయిన్ల పేర్లను ప్రస్తావించలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడి ప్రకటన వెలువడిన వెంటనే ఐదు క్రిప్టో కరెన్సీల విలువ దూసుకెళ్లింది. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సిఉంది. ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్, ఏడీఏ విలువ 62శాతం పెరగ్గా.. బిట్‌కాయిన్, ఎథర్ విలువ 10శాతానికి పైగా ఎగసింది. వాస్తవానికి బిట్‌కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిప÷-టోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బైడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచివేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్‌కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే.. క్రిప్టోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు.ఈసంస్థ అవసరమైన చట్టాలు, నిబంధనలు తయారుచేయనుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక గతంలోక్రిప్టో కంపెనీలపై జరుగుతున్న చాలావరకు దర్యాప్తులు నిలిచిపోయాయి.

## రాజధానిపై మా విధానం
# అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..
## బొత్స వ్యాఖ్యలు

మూడు రాజధానిలనేది ఆ రోజుకు తయ విధానం అని, రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్?లో మాట్లాడుతూ అధికార పార్టీ సభ్యులు రాజకీయ లబ్ధి కోసం మాట్లాడారని అన్నారు. ఇప్పుడున్న అసెంబ్లీ, సెక్రటేరియట్ రెండూ తాత్కాలికంఅని గత ప్రభుత్వం తెలిపిందన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలని సూచించారు. అధికార పార్టీకే పనిచేయాలని సాక్షాత్తూ సీఎం మాట్లాడడం తగదన్నారు. స్వాతంత్రం వచ్చాక ఏ సీఎం ఈ తరహాలో మాట్లాడలేదని తెలిపారు. రుషికొండలో అవినీతి జరిగిందంటున్నారు, అయితే రుషికొండ కట్టిన కాంట్రాక్టర్ కు ఎందుకు బిల్లులు చెల్లించారో చెప్పాలని కోరారు. రుషికొండ లో అవినీతి అక్రమాలు జరిగాయనుకుంటే విచారణ జరపాలన్నారు. ప్రజలకు బాధ్యతగా ఉండాల్సిన ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అమరావతి శ్మశానంలా ఉందని తాను ఆరోజు వ్యాఖ్యానించిన మాట వాస్తవమే అన్నారు. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి ఆరోజు నేను అలా మాట్లాడా అని తెలిపారు.

## గుజరాత్‌లో మోడీ పర్యటన



వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వం తారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనం తరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యా హ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాల యమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఐ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహిం చనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభా షించనున్నట్లు సమాచారం.ఆసియాటిక్ సింహాలను సంర క్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు స్పాట్ డెట్

**కాకినాడ, (నినాదం):** కాకినాడ జిల్లా జగంపేట మండలం రాయవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌ను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల వివరాలు సేకరించారు. ప్రమాదానికి అతివేగమే కారణమని అంచనా వేశారు. ప్రమాదంతో రోడ్డుపై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కారు, బైక్‌ను రోడ్డు నుంచి పక్కకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీగా శ్రీనివాసులు ఘన విజయం



**ఉత్తరాంధ్ర, (నినాదం):** ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసులు విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో ఆయన గెలుపొందారు. ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మపై శ్రీనివాసులు విజయం సాధించారు. ఇద్దరి మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మెజార్టీ రాలేదు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. ఈ లెక్కింపులో రఘువర్మపై గాదె శ్రీనివాసులు ఆధిక్యం సాధించారు. దీంతో శ్రీనివాసులు గెలుపొందారు. గత నెల 27న జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 19813 మంది టీచర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే గాదె శ్రీనివాసులు నాయుడుకు 7210 ఓట్లు రాగా.. పాకలపాటి రఘువర్మకు 6845 ఓట్లు, కే. విజయ గౌరీ 5804 ఓట్లు వచ్చాయి. అయితే మొదటి ప్రాధాన్యత ఓట్లలో అభ్యర్థుల విజయం తేలలేదు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ మేరకు గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు.

# నష్టాలను పూడ్చుకునే యత్నం

**వేయిమంది ఉద్యోగులను తొలగించనున్న ఓలా ఎలక్ట్రికల్**

**ముంబై, (నినాదం):** ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతోంది. నష్టాలను పూడ్చుకునేందుకు కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి సుమారు 1,000 మంది వరకు సిబ్బం దికి లేఆఫ్ ఇవ్వాలని ప్రణాళికలు వేస్తోందని 'బ్లూమ్‌బెర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. ఐదు నెలల వ్యవధిలో ఓలా (క్షిజీ) నుంచి ఇలాంటి వార్తలు రావడం ఇది రెండో సారి. గత నవంబర్‌లో 500 మంది సిబ్బందిని ఓలా ఎలక్ట్రిక్ తొలగిం చింది. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. అలాగే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా 800గా ఉన్న స్టోర్ల సంఖ్యను ఓలా ఎలక్ట్రిక్ 4 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహన విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఓలా ఎలక్ట్రిక్‌పై ఇటీవల కాలంలో ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విక్రయానంతర సేవల విషయంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడం, దీనిపై సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ విచారణకు ఆదేశించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్టోర్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే లాభదాయకతలోకి వచ్చేందుకు కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కంపెనీ షేరు విలువ 52 వారాల కనిష్ఠానికి చేరింది. ఎన్‌ఎస్‌ఈలో షేరు విలువ 5 శాతం క్షీణించి రూ.54 వద్ద కదలాడుతోంది.

## తిరుమలలో చిన్నారి కిడ్నాప్ కలకలం

**తిరుమల, (నినాదం):** తిరుమల లో నాలుగేళ్ల చిన్నారి కిడ్నాప్ కు గురయ్యారు.ఆస్థాన మండపం నుంచి దీక్షితను వృద్ధురాలు ఎత్తుకెళ్లారు. దీక్షిత తల్లిదండ్రులు తిరుమలలో చిరు వ్యాపారం చేస్తున్నారు. అయితే ఈ సాయంత్రం చిన్నారి ఆస్థాన మండపం ఆడుకుంటోంది. అక్కడకు వెళ్లిన వృద్ధురాలు చిన్నారిని తీసుకెళ్లారు. ఆర్టీసీ బస్సులో తిరుపతికి తీసుకెళ్లినట్లు గుర్తించారు. చిన్నారిని తీసుకెళ్తున్న దృశ్యాలు స్థానిక సీసీ టీవీ ఫుటేజులో రికార్డయ్యారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. చిన్నారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వృద్ధురాలు ఫొటోను విడుదల చేశారు. గతంలోనూ పలువురు చిన్నారులు అదృశ్యమయ్యారు. దీంతో చిన్నారి దీక్షిత కిడ్నాప్‌పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తెను వెంటనే గుర్తించి అప్పగించాలని కోరుతున్నారు.

# బాబు పాలన టిడిపికా... ప్రజలకా?

**లోకేశ్‌ను సిఎం చేసే యత్నంలో బాబు**

**మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రశేఖర్**

**అమరావతి, (నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా?.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజక వర్గానికి నిధులు మళ్లిస్తున్నారన్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులుపెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో పెట్టుకొని బాబు రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజ లందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు. 'తన కొడు కును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి సీఎం నిధులు మళ్లిస్తున్నారు. ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. గత వైసీపీ హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ వైస్ జగన్ పథకాలు అం దించారు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.. లేకుంటే రాజీనామా చేయాలి. చంద్రబాబు వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలి. వెలిగొండ ప్రాజెక్టుపై నిజాలు మాట్లాడే దమ్ము మీకుందా అని అన్నారు. మంత్రి నిమ్మల వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మాటలతో సరిపెడుతున్నారు. వెలిగొండ కోసం త్వరలో పాదయాత్ర చేస్తా' అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**ఆర్‌పి రోడ్ బ్రాంచ్**
ఇం.నెం. 7-2-583, 589, బాటా దగ్గర, రాష్ట్రపతి రోడ్, హిస్సాంగంజ్, అశోక్‌నగర్, తకారా బస్తీ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | మాతం విష్ణు భారతి, ఫ్లాట్ నెం. 102, క్రియేటివ్ వ్యూ అపార్ట్‌మెంట్స్, అనుపురం కాలనీ, ఎఎస్ రావ్ నగర్, కాప్రా, సికింద్రాబాద్-500062. | మొత్తం బకాయిలు: రూ. 8,09,085/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: Motor Car (HATCHBACK) Vehicle Make & Model: MARUTI BALENO ALPHA 1.2L ISS 5MT BSVI FUEL: PETROL REG. NO. TS08JH1733 CH. No: MBHHWB13SNJ249103 E. No: K12NP7130178 Model/Date of Registration: 03/11/2022 Colour: GRANDEUR GREY MFG Month/Year: 2022 | రూ. 6,00,000/- (రూపాయలు ఆరు లక్షల మాత్రమే) | రూ. 60,000/- (రూపాయలు అరవై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 66520015181219, IFSC కోడ్: BARB0DBRPRO (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆర్‌పి రోడ్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 08.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 07.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 06.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 8367000372 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 04.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**జూబ్లీహిల్స్ బ్రాంచ్**
ప్లాట్ నెం. 217, రోడ్ నెం. 17, జవహర్ కాలనీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**

దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | కిషోర్ కుమార్ రెడ్డి, 1-4-2/1, ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ, రోడ్ నెం. 1, కొత్తపేట, సరూర్‌నగర్, రంగారెడ్డి -500035. | మొత్తం బకాయిలు: రూ. 10,72,506/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: Motor Car (Hatchback) Vehicle Make & Model: RENAULT KINGER RXZ PETROL EASY-R 1.0L ECE BSVI FUEL: PETROL REG. NO. TS07JP8311 CH. No: MEEHBC008N9071822 E. No: B4DA417E191810 Model/Date of Registration: 24/12/2022 Colour: Radiant Red+MYST black roof MFG Month/Year: 09/2022 | రూ. 6,50,000/- (రూపాయలు ఆరు లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 65,000/- (రూపాయలు అరవై ఐదు వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 18090015181219, IFSC కోడ్: BARB0JUBILE (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, జూబ్లీహిల్స్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేది/రోజు/సమయం: 08.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 07.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 06.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316551 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**

1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 04.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# కౌలు రైతులకు..

# ప్రభుత్వ పథకాలు అమలుచేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ




**కోదాడ,మార్చి 03 (నినాదం న్యూస్):** కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లోని ఎల్ఐసి ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కౌలు రైతు సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా రైతులతో పాటుగా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలి అని తీర్మానం చేసామన్నారు. మన రాష్ట్రంలో 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఇందులో గణనీయంగా పత్తి పంటను కౌలు రైతులు కూడా సాగు చేస్తున్నారన్నారు. ఈ పత్తి పంటకు వచ్చే గులాబీ రంగు రోగాన్ని నిరోధించడానికి లక్నోలో ఉన్నటువంటి నేషనల్ బొటానికల్ రీసెర్చ్ సెంటర్ ఒక మంచి టెక్నాలజీని కనిపెట్టింది అన్నారు. ఈ టెక్నాలజీని అంకుర్ అనే కంపెనీ తనను కలుపుకొని డెవలప్ చేయాలని కొరతా ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం యుపి ప్రభుత్వం అందుకు సిద్ధం కావద్దు అన్నారు. ఎందుకు అంటే గతంలో బిటీ వన్, బీటీ టు వీటిని తయారుచేసిన మానుసెంటు కంపెనీ బి1 బిటి టు వలన రైతులు దారుణంగా నష్టపోయా రన్నారు. పురుగులను నియంత్రిం చేటటువంటి బి1 బి2లో లేకపోయింది. ఇప్పుడు లక్షల సంఖ్యలో ఉన్న రైతులకు గొప్ప ఊరటగా లక్నోలో ఉన్నటువంటి బొటానికల్ రీసెర్చ్ సెంటర్‌లో తయారుచేసిన ఈ విత్తనం తీసుకువచ్చి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో విత్తన ఉత్పత్తి చేసి రైతులకు తగ్గింపు ధరలలో విత్తనాలను అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ న్నామన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో రైతు సృష్టించే 70% సంపదను విత్తనాలను సృష్టించే కంపెనీల, ఎరువుల కంపెనీల, వ్యవసాయ యంత్ర పనిముట్ల కంపెనీల కు పోతా ఉన్నట్లు కనిపిస్తుంది అన్నారు. రైతులకు 30 శాతం మాత్రమే అందుతుంది అని ఐరోపా స్వచ్ఛంద సంస్థ ఓఈసీడి వ్యక్తం చేసింది. ఈ 70 శాతం ప్రైవేట్ కంపెనీల దోపిడీ చేయకుండా మార్కెట్ నియంత్రణ చట్టం, విత్తన చట్టం కూడా తీసుకుని రావాల్సిన అవసరం ఉంది అన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అదేవిధంగా రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 13 సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులను రైతులను రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి అని వ్యవసాయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ కొప్పోజ్ సూర్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి అన్నంపాపిరెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లి ప్రసాదు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీను జిల్లాప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య బెజవాడ వెంకటయ్య ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామారావు కొత్తగూడెం అధ్యక్షులు నెహ్రూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బండమీద వెంకటయ్య రైతులు నరసింహారెడ్డి యలమంద నాగేశ్వరావు సంజీవరెడ్డి నరసయ్య దాసబోయినరామయ్య వెంకయ్య పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

**లాస్‌ఎంజిల్స్ :** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండిరది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెవిరీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదల్కెన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడ్కెన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడవిరీ ఫిల్మ్ అవార్డ్స్‌నూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/ బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | షేక్ రియాజ్, తమీమా తాబెస్సం & షేక్ అజాస్/NLAP0111011349/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్-505467, కరీంనగర్, హుస్నాబాద్ పి.ఓ, సత్య సాయి బాబా సాదనం దగ్గర, సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, హుస్నాబాద్ గ్రామంలోని ఇ.నెం. 19-48 యావదాస్తి. | 20-07-2024 & Rs.3,65,444/- | 27-02-2025 |
| 2 | అగ్గనూరు సర్పిములు, అగ్గనూరు మమత & మైసం సైదులు/ NHL01110014290/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్-508247, మామిడ్యాల పి.ఓ, నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, గడ్డకొండారం గ్రామంలోని ఇ.నెం. 1-47 యావదాస్తి. | 18-04-2024 & Rs.4,13,188/- | 27-02-2025 |

తేది: 04 మార్చి, 2025 ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

- రిజర్వాయర్‌ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మార్చి03(నినాదం న్యూస్):** యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**

**కొంపల్లి బ్రాంచ్,** ప్లాట్ నెం. 1 & 2, సర్వే నెం. 94/బి, సన్న మల్లేష్ యాదవ్ కాంప్లెక్స్, కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్, రంగారెడ్డి, తెలంగాణ-500014.
ఫోన్ నెం. 08418-232221, 232220.
ఇ-మెయిల్: Kompally.telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**
**రూల్ 8(1)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 30.11.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ రాజౌలి బసవరాజు తండ్రి శ్రీ రాజౌలి మరియప్ప,** తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ & మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, న్యూ వివేకానంద నగర్ దగ్గర, శివా రెడ్డి నగర్ వద్ద సర్వే నెం. 78లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 31లోని ఇం.నెం. 8-242 గల వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 9,55,066.60 (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఐదు వేల అరవై ఆరు మరియు పైసలు అరవై మాత్రమే) + 30.10.2024 నుండి సాలుకు @11.50%** రేటు చొప్పున వడ్డీ, నెలవారి చెల్లింపులు + చార్జీలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

సదరు రుణగ్రహీత రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టములోని రూల్ 8తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 24 ఫిబ్రవరి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 9,55,066.60 (రూపాయలు తొమ్మిది లక్షల యాభై ఐదు వేల అరవై ఆరు మరియు పైసలు అరవై మాత్రమే) + 30.10.2024 నుండి సాలుకు @11.50%** రేటు చొప్పున వడ్డీ + చార్జీల క్రింద వర్తించును.

**స్థిరాస్తి వివరణ:**

శ్రీ రాజౌలి బసవరాజు తండ్రి శ్రీ రాజౌలి మరియప్ప పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ & మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, న్యూ వివేకానంద నగర్ దగ్గర, శివా రెడ్డి నగర్ వద్ద సర్వే నెం. 78లో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 31లోని నివాస ఇం.నెం. 8-242 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** సామి రెడ్డి యొక్క ప్లాటు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** మొహద్దీన్ యొక్క ప్లాటు, **పడమర:** సామి రెడ్డి ప్లాటు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 24.02.2025, — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**

**ఖైరతాబాద్ బ్రాంచ్,** నెం.6-1-84, సెక్రటేరియట్ రోడ్, ఎదురుగా. టెలిఫోన్ భవన్, ఖైరతాబాద్-500004. ఇమెయిల్ ఐడి: KHAIRA@BNAKOFBARODA.CO.IN, మొబైల్ నెం. 7993316552

తేది: 17.02.2025

రుణగ్రహీతకు నోటీసు
(SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద)

దిగువ వారికి
మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, చిరునామా: 12-1-485/ఇపి, ప్లాట్ నెం. 52, ధనలక్ష్మి కాలనీ, హయత్‌నగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500068.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ఇకముందు చట్టముగా పిలువబడును అందులోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్
మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ యొక్క ఖాతా
సర్/ మేడమ్
రెఫరెన్స్: మా ఖైరతాబాద్ బ్రాంచ్ వద్ద మీ రుణ సదుపాయాలు.

1. మంజూరు నిబంధనలు మరియు వివిధ రుణ సదుపాయాల మంజూరును తెలియజేస్తూ మా లెటర్ నెం. RMCC/PS/2022-23/F/83, తేది: 31.10.2022ను మేము రిఫర్ చేయడమైనది. పై మంజూరు దృష్ట్యా మీరు దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ రుణ/ క్రెడిట్ సదుపాయ రుణఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి (రూ.లక్షలలో) | వడ్డీ రేటు | 12.02.2025 నాటికి బకాయి మొత్తం (31.01.2025 వరకు వడ్డీతో కలుపుకొని) |
|---|---|---|---|
| Over Draft 09540400000245 | Rs. 450 Lakhs | 17.60 | రూ. 461.42 లక్షలు 31.01.2025 వరకు వడ్డీతో |

**సెక్యూరిటీల సంక్షిప్త వివరణతో సెక్యూరిటీ ఒప్పందం:** ఎ) రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి ఎల్ బి నగర్ సర్కిల్ క్రింద ఉప్పల్ మండలం, నాగోల్ గ్రామం, సమతాపురి కాలనీ, బ్లాక్ నెం.3 వద్ద ఉన్న సర్వే నెం.133, ప్లాట్ నెం.19 (పడమర భాగము) భాగము వద్ద ఉన్న భూమి & భవనము యొక్క చట్టబద్ధ తనఖా. బి) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్ గ్రామ పంచాయతీ క్రింద, సర్వే నెం.326, సదాశివ హెవెన్స్, ప్లాట్ నెం. 121-బి & 122-ఎ వద్ద ఉన్న భూమి & భవనము యొక్క చట్టబద్ధ తనఖా. సి) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మండలం, కోహెడ గ్రామం, సర్వే నెం. 848, ప్లాట్ నెం.313 ఉత్తర మరియు దక్షిణ భాగము, నివాస ప్లాట్ 309 & ప్లాట్ 310 యొక్క చట్టబద్ధ తనఖా. డి) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మండలం, పాసుమామ్ల గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం.136/భాగము, నివాస ప్లాట్ నెం. 31, 32 & 34 యొక్క చట్టబద్ధ తనఖా. ఇ) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పిగ్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం.51/ఎ, గ్రీన్ హిల్స్‌లోని నివాస ప్లాట్ నెం. 41, 48 & 49 యొక్క చట్టబద్ధ తనఖా. ఎఫ్) రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పిగ్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, సర్వే నెం.51/ఎ, గ్రీన్ హిల్స్‌లోని నివాస ప్లాట్ నెం. 29, 60 & 64 యొక్క చట్టబద్ధ తనఖా.

2) సంవత్సరం ముగింపు 2024 నాటి కంపెనీ యొక్క ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో మీరు **31.03.2024** నాటికి **రూ.448.85 లక్షలను** బ్యాంక్‌కు బకాయిలుగా ఉన్నారని మీరు నిర్ధారించినారు. పైన తెలిపిన బకాయి మొత్తం మరియు **31.01.2025** వరకు తదుపరి డ్రాయింగ్స్ మరియు వడ్డీతో కలుపుకొని ఖాతాకు ఖర్చుపెట్టిన ఇతర చార్జీలు కూడా ఉన్నాయి.

3) త్రైమాసికపు ముగింపు డిసెంబర్ 2024 మరియు ఫిబ్రవరి 2025 కొరకు పై రుణములు/బకాయిల పై వడ్డీ చెల్లించుటలో మీరు విఫలమైనారని మీకు విదితమే. మరియు 30.11.2024 మరియు ఆ తరువాత చెల్లింపు చెయ్యాల్సిన టర్మ్‌లోన్/ డిమాండ్‌లోన్/ ఓవర్‌డ్రాఫ్ట్ లోన్ యొక్క వాయిదాను చెల్లించుటలో కూడా మీరు విఫలమైనారు.

4) మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతాలు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం **12.02.2025న (ఎన్‌పిఏగా వర్గీకరించిన తేది తెలపడమైనది) నిరర్థక ఆస్తిగా** వర్గీకరించడమైనది. పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్ చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరియు దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.

5) పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా తగువిధముగా సెక్యూర్ చేయబడిన రుణ సదుపాయాలకు సంబంధించి మీ రుణ బాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావల్సిన బకాయి మొత్తం **రూ.461.42 లక్షలు +** ఇతర చార్జీలతో పూర్తిగా చెల్లించి, మీ రుణ బాధ్యతలను విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేది వరకు అయిన వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనెదమని గమనించగలరు.

6) పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్లు వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.

7) సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (13) ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) రూపములో పై పేరా 1లో రెఫర్ చేసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హ నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.

8) మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/ కొటేషన్లు/టెండరు కోరుట/ ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేదిలో ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.

9) ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనదని గమనించవలెను మరియు మాకు రావల్సిన మొత్తాలకు సంబంధించి తదుపరి డిమాండ్ చేసే హక్కు, ఎటువంటి పరిమితి లేకుండా మాకు గల ఏవేని ఇతర హక్కులు లేదా పరిష్కారాలను వదులుకున్నట్లుగా భావించరాదు.

హామీదారునికి నోటీసు
(SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (2) క్రింద)

దిగువ వారికి,
**శ్రీ నందమూరి శ్రీనివాస్,** 12-1-537, విజయ డయాగ్నస్టిక్ దగ్గర, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068. చిరునామా: శ్రీమతి నందమూరి సురేఖ, 12-1-485, ఇపి ప్లాట్ నం. 52, ధనలక్ష్మి కాలనీ, బండ్లగూడ, నాగోల్, హయత్ నగర్, హైదరాబాద్-500068.
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ఇకముందు చట్టముగా పిలువబడును అందులోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్**
సర్/మేడమ్,
రెఫరెన్స్: మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్‌కు మంజూరు చేయబడిన క్రెడిట్ సౌకర్యాల కోసం మీరు హామీగా ఉన్నారు.

1. మీకు తెలిసినట్లుగా, **15.11.2022** తేదీన ఇచ్చిన హామీ ప్రకారం, సదరు హామీ డాక్యుమెంట్‌లో మరింత స్పష్టముగా పేర్కొన్న విధముగా **రూ.450 లక్షలు** మరియు దానిపై వడ్డీతో కలిపి క్రెడిట్ పరిమితి కొరకు మీరు **మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్** ద్వారా మాకు చెల్లించాల్సిన లేదా వెచ్చించిన అన్ని డబ్బుల డిమాండ్‌పై చెల్లింపు చేయుటకు మరియు ఆ తరువాత ఏ సమయంలోనైనాన రుణ బాధ్యతలను విడిపించుకొనుటకు మీరు హామీగా ఉన్నారు. హామీ బాధ్యతను సెక్యూర్ చేయుటకు మీరు మాకు ఈ క్రింది సెక్యూరిటీలను కూడా అందించారు:

2. రుణగ్రహీత తన బాధ్యతల చెల్లింపులో విఫలమైనారు మరియు తత్ఫలితంగా అతని ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారని మేము మీకు తెలియజేయడమైనది. మేము పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్‌లు పంపినప్పటికీ రుణగ్రహీత వాటిపై వడ్డీతో సహా గడువు ముగిసిన రుణాలను తిరిగి చెల్లించలేదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **13.02.2025న** రుణగ్రహీతకు మేము నోటీసు పంపించడమైనది. కానీ రుణగ్రహీత విఫలమైనారు, హామీ పరంగా మీరు మాకు చెల్లించాల్సిన రుణం/క్రెడిట్ సౌకర్యాల మొత్తం **రూ. 450 లక్షలు + 31.01.2025** వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను చెల్లించాల్సి ఉంది మరియు మేము ఇందుమూలంగా హామీని కోరుతున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని మిమ్మల్ని కోరుతున్నాము. రుణగ్రహీతకు **17.02.2025** నాటి నోటీసులోని పేరా 1లో పేర్కొన్న రేట్ల వద్ద వడ్డీ పెరుగుతూనే ఉంటుందని గమనించగలరు..

3. రుణగ్రహీత రుణాలు మరియు అడ్వాన్సుల చెల్లింపుకు మీ హామీ బాధ్యతలను పొందేందుకు మీరు అందించిన సెక్యూరిటీ సంబంధించి, 60 రోజుల ఈ నోటీసును సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (2) కింద నోటీసుగా పరిగణించవచ్చని మేము మీకు తెలియజేస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీతో సహా పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి మేము హక్కును కలిగి ఉంటామని మేము మీకు నోటీసు ఇస్తున్నాము, దీనిని గమనించగలరు.

తేదీ: 17-02-2025
ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# భూ వ్యవహారంలో..
# వృద్ధుడు ఆత్మహత్యాయత్నం

- మాజీ సర్పంచు అక్రమ పట్టా చేసుకున్నాడని మనస్థావం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ముల్కనూర్ పోలీసులు



**భీమదేవరపల్లి మార్చ్ 3 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల బక్కయ్య పురుగుల మందుతాగడంతో ఆరోగ్యం క్షీణించి మంగళవారం మృతిచెందాడు. మృతుని కొడుకు రాచర్ల భద్రయ్య పిర్యాదు ప్రకారం.. గ్రామ శివారులోని సర్వే నంబరు 87,89లో 1.06గుంటల భూమి బక్కయ్య అన్నకొడుకు మాజీ సర్పంచు రాచర్ల సారయ్య అక్రమ పట్టా చేసుకున్నాడు. భూమి తమ పేరా పట్టా చేయాలని వలుమార్లు పంచాయితీలు పెట్టిన సారయ్య నిరాకరించాడు. గతనెల 17న బక్కయ్య అన్న కొడుకైన సారయ్య ఇంటికి వెళ్లి మా భూమి మాకు పట్టా చేయపోతే పురుగుల మందుతాగి చచ్చిపోతానని బతిమాలాడు. ఈ క్రమంలో సారయ్య భార్య పద్మ చెప్పు,చిపురుతో కొట్టి, నువ్వు చచ్చిన మాకేం కాదని తిట్టింది. ఆమె తిట్టడంతో మనస్థానం చెందిన బక్కయ్య అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. కాగా సోమవారం ఆరోగ్యం క్షీణించడంతో మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్.ఐ సాయిబాబు తెలిపారు.

# శంకర్‌పల్లి గ్రంథాలయ రూపురేఖలు మారుస్తా..

- చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, గ్రంథాలయాల చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ల, మార్చి 03(నినాదం న్యూస్):** గ్రంథాలయ రూపురేఖలు మారుస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని లైబ్రరీని. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. లైబ్రరీలోని పుస్తకాలను వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని భవన నిర్మాణం డెవలప్మెంట్ కొరకు పరిశీలించామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాయకులు గోపాల్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, శేఖర్ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- మహాలింగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2003 పూర్వ విద్యార్థులు



**చేవెళ్ల, మార్చి 03 (నినాదం న్యూస్):** 22సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం దోబీపేట్( మహాలింగాపురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి, ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై ఆదివారం శంకర్పల్లిలో గల వైభవం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 22 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ22 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !

సంపాదకీయం

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు, ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సం ఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్ని కల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్ని కలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియా మకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రిం చింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సం ఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. ఐజీపీతంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించటానికి కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.కొన్నిలోపాలు, లొసుగులు ఉన్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేల్చాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమార్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలకు అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమగ్రంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాల్సి ఉంటుందన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు.లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాల్సి ఉంటుందని సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే విశ్వాసం సడలిపోయే మాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్దంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజా అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల ఓట్లు గల్లంతు అయిన ట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయట పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికార పార్టీ ప్రధాన పదవులకు రక్షణ కవచంగా ఉండకుండా చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లకు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభ సభ్యులుగానో నియమితులు కాకుండా కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నుకుంటారు.

## రాష్ట్రంలో సమాచార హక్కు కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతి లో వజ్రాయుధం లాంటిది.పాలన లో పారదర్శకత పెంచి,అవినీతిని నిర్మూలనకు బీజం వేసి,జవాబుదారీ తనం పెంచే ఈ చట్టం అమలు లోకి వచ్చినుమారు 19 సంవత్సరాలు అవుతూ వస్తున్నది.కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఈ చట్టం మీద దృష్టి పెట్టకపోవడం సహ ఉద్యమకారులకు నిరుత్సాహం కల్గిస్తుంది.గత ప్రభుత్వ హయాంలో సహ చట్టం అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయింది.ప్రజలకు అవగాహన కల్పించడం లో వెనక బడింది.భారత ప్రభుత్వం అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలనే తాపత్రయంతో అప్పటి యు.పి.ఏ ప్రభుత్వం గొప్ప చట్టమయిన సమాచార హక్కు చట్టంని అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కి సంబంధించిన ప్రజా సమాచార అధికారి,సహాయ ప్రజా సమాచార అధికారి అందుబాటులో వుంటారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో తప్పక సమాచార బోర్డు లు వుండాలి.ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజుల లోపు సమాచారం ఇవ్వాలని వున్నా ఏదో ఒక వంక తో దరఖాస్తుదారులకు తిప్పి పంపడం, లేదా సమాచారం లేదని చెప్పడం,సమాచారాన్ని అన్ని పేజీలు అంటూ రుసుం వసూలు చేయడం జరుగుతుంది.కొన్ని కార్యాలయాలలో రెండు,మూడు,ఆరు నెలలు కూడా గడిచిన సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తూ వున్నాయి. మొదటి అప్పీలు కి వెళ్లినా స్పందన లేదు. రెండవ అప్పీల్ చేసినా కమిషన్ లేక పోవడం వల్ల చట్టం పూర్తిగా నీరు గారి పోయింది.ఇప్పటికే లక్ష లాది రెండవ అప్పీలు పెండింగ్‌లో వున్నాయని తెలుస్తుంది. గతం లో వున్న రాష్ట్ర సమాచార కమిషన్ ఒక్క జిల్లాలో కూడా పర్యటించిన దాఖలాలు లేవు.జిల్లా పాలన అధికారులు తమ జిల్లా అధికారుల ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాల లో కూడా సమాచార హక్కు చట్టం అమలు తీరు మీద చర్చించిన ఆనవాళ్లు కూడా లేవు.అధికారులకు ఈ చట్టం గూర్చి పూర్తి అవగాహన లేదు.కొన్ని జిల్లాలలో సమాచార హక్కు చట్టం కార్యకర్త లమీద దాడులు చేయడము,భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతూ వుంది.దీని వ్యాప్తంగా సహ చట్టం ఉద్యమకారులు మీద దాడులు జరుగుతూ వున్నాయి.అనేక మందిని పోలీస్ కేసు పెట్టి ఉరుకుంటా వు న్యాయం,సమాచారం కోసం దరఖాస్తు చేసే అధికారులకు సమాచారం ఇవ్వ కుండా ధరఖాస్తుదారులు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ వున్నారని అసత్య ఆరోపణలు చేసి కేసులు పెట్టిన సందర్భాలు గలవు.అన్ని రాష్ట్రాలలో ఈ చట్టం పకడ్బందీగా అమలు అవుతూవుంది. మన రాష్ట్రంలో చట్టం అమలు లోపం బాగా స్పష్టంగా వుంది. కొత్త జిల్లాలు కూడా జిల్లా స్థాయి అధికారులతో సమాచార హక్కు చట్టం అమలు తీరు గూర్చి సమీక్ష సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవు. గ్రామ, మండల ప్రజలు అధికారులను కూడా దరఖాస్తు దారులను ఇబ్బంది పెట్టడం, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు ధరఖాస్తు దారులను బెదిరించడం జరుగుతూ వుంది.మీరు ముఖ్యమంత్రి సమాచారం అడిగే వారు అయినా అంటూ కొన్ని సార్లు దాడులు చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇకన యిన ప్రభుత్వం స్పందించి మన రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంని పారదర్శకంగా అమలు చెయ్యాలి అనిపిస్తుంది. అధికారులకు,ప్రజలకు చట్టం మీద శిక్షణ ఇవ్వాలి. కొత్త ముఖ్యమంత్రి, మంత్రులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తక్షణమే సమీక్ష సమా వేశం నిర్వహించి మన రాష్ట్రంలో ఈ చట్టం పకడ్బందీ గా అమలు చేయడానికి తగిన కృషి చేయాలి. నిర్లక్ష్య ధోరణి లో వున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటే ఆయా శాఖ అధికారులు అడిగిన సమాచారం ఇవ్వాలి.అన్ని జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ప్రదర్శించాలి. పాలనలో పారదర్శకత జవాబుదారీతనం పెంచి అవినీతిని అరికట్టాలి. ప్రభుత్వంతక్షణమే సాధన ప్రధాన సమాచార కమిషనర్ను మరియు కమిషనర్లను నియమించాలి.సహ చట్టం ను బలోపేతం చేయాలని సహ చట్టం ఉద్యమ కారులు డిమాండ్ చేస్తున్నారు

– కామిడి సతీష్ రెడ్డి
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా.
9848445134.

# తాత్సారంతోనే అమరావతికి నష్టం

**రాజధానిపై ఇక వడివడిగా అడుగులు**

**జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కి పోయిన ఎపి**



**అమరావతి:** రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈక్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్ర బాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్ల కంప చెట్లను ఇటీవలే తొలగిచారు.టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతోఅభివృద్ధికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకా శాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాష్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రథను మూటగ్గటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్ధిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకండా చేయడమేనని వేరుగా చెప్పనక్కర్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎపి కూడా 6వేల కోటలను కేటయించింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతేనని కేంద్రం కూడా గుర్తించింది. ఈ క్రమంలో ఇంత కాలంగా గందరగోళం నడిచింది. మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏవిరీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. జగన్ హయాంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేసిన ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడిరగ్ జరిగిం

# పాలకుల తప్పులకు బాధ్యులు ఎవరు

**కార్పోరేట్లకు ఊడిగం మానాలి**

**వ్యవసాయరంగం బలోపేతం ముఖ్యం**


**ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి**



**న్యూఢిల్లీ,(నినాదం):** ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో మనం ముందున్నాం. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది. అది మరచి విదేశీ పెట్టుబడుల కోసం దేబురించడం సరికాదు. కార్పో రేట్లకు చేసే మేలు వల్ల సామా జిక బాధ్యత గురించి, సామా జిక అంశాల గురించి, ఆ మాట కొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగం లో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడిరది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల వీరీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పుకోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటే టర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల వీరీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడిరది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల వీరీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడిరది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచుతోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తు లో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్‌మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.

# అమరావతికథల సృష్టికర్త

## సత్యం శంకరమంచి జయంతి




**గుంటూరు,(నినాదం):** అమరావతి కథలసృష్టికర్త ఆయిన సత్యం శంక రమంచి జయంతి మార్చి 3న జరుపు కుంటున్నాం. సత్యం శంకర మంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50 ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పా లు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటా రు.ఈకథాసంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్య మానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్థ రచన అన్నా డు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించిన వాడు సత్యం శంకరమంచి.ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయి తను తలచుకుందాం.గుంటూరుజిల్లా అమరావతి చాపాడులో మార్చి 3, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సు లోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతిక థలు. ఇది100 కథల సంపుటి. ఏకథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్నస్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు.గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుషు లను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లా లని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కా న్నే పుస్తకంగా చేసు కొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్ర హ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశా డు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.

# స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి వ్యక్తి సంగ్మా

## సంగ్మా వర్ధంతి



లోక్ సభ చరిత్రలో, అన్ని రాజకీయ పార్టీల సార్వత్రిక మద్దతుతో, స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి వ్యక్తి సంగ్మా. ప్రతిపక్షం నుండి స్పీకర్ పదవిని నిర్వహించిన మొదటి వ్యక్తి, అతి పిన్న వయస్కుడు.

పి.ఎ.సం.గ్మా (1947 సెప్టెంబరు 1 2016 మార్చి 4) ఒక ప్రొఫెసర్, న్యాయవాది, జర్నలిస్ట్, సీనియర్ రాజకీయ నాయకులు. భారత దేశ లోక్ సభా స్పీకరుగా 1096 నుండి 1998 వరకు పనిచేసారు. ఆయన మేఘాలయ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 1988 నుండి 1990 వరకు పని చేసారు. 1996 నుంచి 1998 వరకు లోక్ సభ స్పీకర్ గా వ్యవహరించిన సంగ్మా, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపీ)కి ఆయన అధ్యక్షుడు కూడా.

పి.ఎ.సంగ్మా పూర్తిపేరు పూర్ణో అజితోక్ సంగ్మా. ఆయన 1947, సెప్టెంబరు 1న మేఘాలయ పశ్చిమ గారో పర్వత ప్రాంతంలోని ఛాపతి గ్రామంలో మరక్ సంగ్మా, చింగ్మీ సంగ్మా దంపతులకు జన్మించారు. షిల్లాంగ్ లోని ఆంటోనీ కాలేజీలో బీఏ (హానర్స్) పూర్తిచేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో పని చేశారు. కాలేజీ చదువుల అనంతరం పూర్తికాలం రాజకీయ నేతగా కెరీర్ ప్రారంభించిన సంగ్మా. 1973లో మేఘాలయ యూత్ కాంగ్రెస్ కమిటీకి ఉపాధ్యక్షుడయ్యారు. తర్వాతి ఏడాది ఆ విభాగానికి జనరల్ సెక్రటరీ అయ్యారు. 1975–1980 మధ్య కాలంలో మేఘాలయ పీసీసీ సెక్రటరీగా వ్యవహరించారు. తురా ఎస్టీ నియోజకవర్గం నుంచి 1977లో (6వ లోక్ సభకు) పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన సంగ్మా, ఎంపీగా కొనసాగుతూ, 1996 మే 25 నుంచి 1998 మార్చి 23 వరకు (11వ లోక్ సభకు) లోక్ సభ స్పీకర్ గా వ్యవహరించారు. కేంద్రమంత్రి వర్గంలోనూ పలు శాఖలు నిర్వహించిన సంగ్మా. 1988 నుంచి 1990 వరకు మేఘాలయ ముఖ్యమంత్రిగా పని చేశారు. అటుపై మళ్లీ కేంద్ర పదవులు చేపట్టారు. ఈశాన్య ఎంపీల ఫోరం ఛైర్మన్ గా మరణించే వరకూ ఉన్నారు.కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీపై 1999లో తిరుగుబాటు బావుటా ఎగరేసిన పీఏ సంగ్మా. శరద్ పవార్, తారీఖ్ అన్వర్ లతో కలిసి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)ని ఏర్పాటు చేశారు. అయితే 2011లో రాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలవాలనుకున్న ఆయన నిర్ణయాన్ని ఎన్సీపీ సమర్థించక పోవడంతో ఆ పార్టీని వీడి సొంతగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపీ)ని స్థాపించారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీపై పోటీచేసి ఓటమి పాలయినప్పటికీ గిరిజన నేతగా ఆయన చేసిన రాజకీయ పోరాటం చరిత్రలో నిలుస్తుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అజాత శత్రువుగా పేరుపొందిన ఆయన గిరిజనుల అభ్యున్నతి కోసం కృషిచేశారు. సంగ్మాకు భార్య, కుమార్తె అగాథా, కుమారులు కొన్రాడ్, జేమ్స్ సంగ్మాలు ఉన్నారు. ఆయన ముగ్గురు పిల్లలు కూడా రాజకీయ రంగంలో రాణిస్తుండటం గమనార్హం. అగాథా సంగ్మాకు పార్లమెంట్ కు ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా, తర్వాత కేంద్ర మంత్రిగా రికార్డుఉంది. గుండెపోటుతో ఆయన 2016 మార్చి 4 న ఉదయం ఢిల్లీలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# శ్రామిక వర్గాల వృత్తి భద్రతకు పెద్దపీట వేయలేమా!

## "జాతీయ భద్రత దినోత్సవం" సందర్భంగా..

**కడపటి వార్తల సారాంశం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల్లో నిమగ్నమై ప్రమాదం జరగడంతో ఎనిమిది మంది విగతజీవులు అయ్యారనే వార్త విని అందరం షాక్‌కు గురి అవుతున్నాం. తాజాగా భద్రీనాథ్ సమీపాన మంచును తొలగించే పనిలో నిమగ్నమైన 55 మంది సిబ్బంది గ్రేసియర్ విరిగిపడిన ఘటనలో 55 మంది మంచులో చిక్కుకున్నట్లు, అందులో 50 మందిని కాపాడినట్లు, నలుగురు మరిగించి ఉంటారని, మరో ఐదుగురి ఆచూకీ కోసం వెతకడం కొనసాగడం కూడా ప్రస్తుత వార్తగా చూస్తున్నాం. ఇలా పని ప్రదేశంలో లేదా పరిశ్రమల్లో పని చేస్తున్న శ్రామికులు భద్రత కొరవడిన కారణంగా పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురికావడం లేదా ప్రాణాలు సహితం కోల్పోవడం జరుగుతున్నది.**





జాతీయ భద్రత దినోత్సవం:

పని ప్రదేశాల్లో ఇలాంటి సంఘటనలను నివారించడానికి వృత్తిపరమైన భద్రత అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని భావించి 04 మార్చి 1966న నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడటానికి గుర్తుగా 1972 నుంచి ప్రతి ఏట "జాతీయ భద్రత దినోత్సవం" లేదా "నేషనల్ సేఫ్టీ డే"ను 04 మార్చిన నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వృత్తిపరంగా పని చేసే పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగకుండా, ప్రమాదాలు జరిగినపుడు స్వల్ప నష్టాలు కూడా నమోదు కాకుండా ఉండడానికి కార్మికులు, భద్రతా చర్యలను పెంచడం, ఉద్యోగులు, పౌర సమాజానికి కనీస అవగాహన కల్పించడమే లక్ష్యంగా జాతీయ భద్రత దినోత్సవం జరుపుకోవడం కొనసాగుతున్నది. జాతీయ భద్రత దినోత్సవంతో పాటు "జాతీయ భద్రత వారోత్సవాల"(నేషనల్ సేఫ్టీ వీక్)"ను కూడా 04 మార్చి నుంచి 10 మార్చి వరకు నిర్వహిస్తున్నారు. వృత్తిపరమైన భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ జాగ్రత్తలు, సంబంధిత వర్గాలకు అవగాహనతో పాటు అవసర శిక్షణ కార్యక్రమాలను చర్చించడానికి జాతీయ భద్రత దినోత్సవ వేదికలు గత 54 ఏండ్లుగా ఉపయోగపడుతున్నాయి.

జాతీయ భద్రత దినోత్సవం–2025 ఇతివృత్తం:

2025 జాతీయ భద్రత దినోత్సవం ఇతివృత్తంగా "వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కీలకం వృత్తిపరమైన భద్రత, శ్రేయస్సు" అనబడే అంశాన్ని తీసుకోని భారత్ కలలు కంటున్న 2047 స్వాతంత్ర్య శతదినోత్సవం నాటికి నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ నిలవడానికి భద్రత కూడా దోహదపడుతుందని ఆశాభావంతో ముందుకు సాగడం కొనసాగుతున్నది. పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు వృత్తిపరమైన ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవడం, కార్మిక కర్షకుల శ్రేయస్సుతోనే సుస్థిరాభివృద్ధి సుసాధ్యమని ప్రచారం చేయడం జరుగుతుంది. వృత్తి భద్రత పట్ల అవగాహన, పలు భద్రతా సంస్థల సమన్వయం, భద్రతకు సంబంధించిన చట్టాలు లేదా నియమనిబంధనలను అమలు పరచడం, పౌర సమాజాన్ని జాగృత పరచడం లాంటి పలు భద్రతాపరమైన అంశాలను చర్చించడం జరుగుతుంది.

జాతీయ భద్రత దినోత్సవం/వారోత్సవాల్లో భద్రతకు కట్టుబడుతామని ప్రతిజ్ఞలు చేయించడం, భద్రతాపరమైన శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, భద్రత చర్యల గూర్చి పోటీల నిర్వహణ, భద్రతా పరికరాలు/అత్యవసర స్పందన/ ప్రమాదంలో చిక్కిన ప్రజలను ఖాళీ చేయడం, ఆధునిక భద్రతా పద్దతుల ప్రదర్శనలు, అత్యుత్తమ భద్రతా చర్యల ప్రచారం లాంటివి నిర్వహించడం జరుగుతుంది. పని ప్రదేశంలో భద్రత అనేది ఒక కనీస అవసరమని, భద్రత పరిజ్ఞాన ప్రచారాలు ముమ్మరం చేయడం కూడా ప్రధానమని అవగాహన కలిపించడం జరగాలి. వృత్తి భద్రత విజ్ఞానం, చొరవ, కార్యక్రమాల్లో సాధారణ పౌర సమాజం కూడా పాల్గొనడం ఉత్తమమని, ఆరోగ్యకర సమాజ స్థాపనకు కార్మికం భద్రత పునాది అని తెలుసుకుందాం, సురక్ష భారత్ స్వప్నాలను సాకారం చేసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# గంజాయి నిర్మూలనకు విస్తృత చర్యలు

**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎపిని గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వాపోయారు. దీంతో యువత గంజాయి మత్తులో భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. '11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని మంత్రి అనిత వివరించారు. గంజాయి సాగు 11 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు వచ్చిందని, ఇంకా పూర్తి స్థాయిలో అరికడతాం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గంజాయిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ గంజాయి అరికట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని, జిల్లాల వారీగా వర్క్ షాప్స్ జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి రూపం మార్చుకుంది. డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోంది. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం
- ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం
- అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి సమాధానం



**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ఏపీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి పలువురు సభ్యుల ప్రశ్నలపై మాట్లాడారు. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం. 22 వేల 709 కనెక్షన్‌లు రైతులకు ఇచ్చి వినియోగంలోకి తెచ్చాము. 69 వేల 70 కనెక్షన్‌లు పెండింగ్లో ఉంటే మరో 20 వేలు మంజూరుకు అనుమతి ఇచ్చాము. పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది అనగానే.. నాలుగున్నర లక్షలు కనెక్షన్‌లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే ఫిర్యాదు చేసి వివరాలు ఇస్తే తప్పనిసరిగా కొత్తవి ఇస్తాం. అసైన్డ్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్‌లు ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కంలకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# చంద్రబాబు పాలన టీడీపీకా.. ప్రజలకా

- లోకేశ్‌ను సీఎం చేసే యత్నంలో బాబు
- మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రవేఖర్

**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి నిధులు మళ్లిస్తున్నార న్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతు న్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయ కుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయ కుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో పెట్టుకొని బాబు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగ ద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజలందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు. 'తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి సీఎం నిధులు మళ్లిస్తున్నారు. ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. గత వైసీపీ హయంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైస్ జగన్ పథకాలు అందించారు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.. లేకుంటే రాజీనామా చేయాలి. చంద్రబాబు వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలి. వెలిగొండ ప్రాజెక్టుపై నిజాలు మాట్లాడే దమ్ము మీకుందా అని అన్నారు. మంత్రి నిమ్మల వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మాటలతో సరిపెడుతున్నారు. వెలిగొండ కోసం త్వరలో పాదయాత్ర చేస్తా' అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

- పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం

**విజయవాడ,మార్చి3 (నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరా యంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువ ర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతు న్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అసలైన లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 17th March 2025 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs.


| S. No. | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 02/03/2025 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | **VIJAYAWADA** | | | | |
| 1 | Chinta Padmavathi | 7583156 | 002 | 8,59,108.60 | 157.20 |
| 2 | Chinta Vijaya Kumar | 8127343 | 007 | 12,08,234.81 | 212.80 |
| 3 | Durga Bhavani Marada | 7400342 | 001 | 8,47,287.22 | 150.90 |
| 4 | Durubesula Murali | 7590132 | 001 | 2,68,788.82 | 45.00 |
| 5 | Elipe Naresh | 7342054 | 001 | 3,03,484.68 | 53.60 |
| 6 | Hemanth Prasad Madhyanapu | 3209274 | 001 | 43,985.66 | 9.40 |
| 7 | Kakani Nageswara Rao | 7669828 | 001 | 11,55,696.24 | 203.00 |
| 8 | Katuri Indira | 7585621 | 001 | 8,78,852.48 | 152.10 |
| 9 | Kodali Venkat Srinivasulu | 7628983 | 001 | 5,57,159.58 | 97.90 |
| 10 | Kota Lenin Babu | 7865436 | 002 | 4,91,589.40 | 89.40 |
| 11 | Kuraganti Venkata Nagalakshmi | 7951271 | 001 | 1,66,178.46 | 28.60 |
| 12 | Marada Ramakrishna | 7434856 | 001 | 8,55,748.86 | 149.50 |
| 13 | Marada Venkataramana | 7401176 | 001 | 8,47,287.22 | 151.00 |
| 14 | Nanarao Sandaka | 7247730 | 002 | 25,20,318.14 | 451.30 |
| 15 | Nandamuri Srinivas | 7475944 | 003 | 17,36,272.50 | 318.60 |
| 16 | Nandamuri Vykunta Rao | 7476386 | 001 | 13,61,456.04 | 244.50 |
| 17 | Nayeem Pervez | 3818594 | 009 | 14,08,191.78 | 290.40 |
| 18 | Paidala Sammaiah | 7784382 | 001 | 3,98,194.06 | 68.70 |
| 19 | Pujyam Visweswarkumar | 7252682 | 005 | 61,77,184.15 | 1,137.50 |
| 20 | Puli Samarpan Kumar | 7640123 | 001 | 1,58,504.16 | 29.00 |
| 21 | Sangam Rekha | 7891263 | 003 | 3,43,023.88 | 61.10 |
| 22 | Seeram Srinivasa Rao | 8142432 | 001 | 7,52,221.14 | 133.00 |
| 23 | Sireesha Chandra | 7900434 | 002 | 6,53,967.18 | 114.80 |
| 24 | Sunitha Gudela | 8113224 | 001 | 2,39,948.66 | 50.00 |
| 25 | Surisetti Rajyalakshmi | 4124923 | 001 | 3,39,154.08 | 68.50 |
| 26 | Thokala Shabna | 3863776 | 005 | 27,33,655.34 | 502.40 |
| 27 | Zuber Mohammed | 4149626 | 002 | 9,43,039.12 | 159.50 |
| | **GUNTUR** | | | | |
| 28 | Ali Hossain | 7988620 | 001 | 8,63,397.90 | 149.40 |
| 29 | Avulamanda Ganesh | 7266193 | 001 | 13,05,582.18 | 226.20 |
| 30 | Boorle Lakshmi Sulochana | 8123428 | 002 | 8,31,486.56 | 145.10 |
| 31 | Chilakala Venkateswara Reddy | 8133520 | 001 | 2,45,766.88 | 44.00 |
| 32 | Chimakurthi Sankara Rao | 4115774 | 001 | 2,13,136.72 | 37.40 |
| 33 | Chintala Cheruvu Anita Krishna Priya | 7775059 | 002 | 35,20,081.78 | 604.60 |
| 34 | Davala Villyam Rufus | 7568228 | 001 | 1,44,801.18 | 25.40 |
| 35 | Ganipally Saritha | 7958671 | 005 | 29,50,805.08 | 510.20 |
| 36 | Gundabommu Amruthalingarao | 7874656 | 001 | 6,14,674.80 | 108.20 |
| 37 | Jagannadham Kiran | 7850170 | 001 | 3,15,564.00 | 55.40 |
| 38 | Jakkampudi Amarlingeswara Rao | 3960345 | 003 | 5,08,910.88 | 93.40 |
| 39 | Kota Rambabu | 4566970 | 007 | 6,38,883.00 | 115.30 |
| 40 | Marasu Venkateswarlu | 4102355 | 001 | 1,80,199.68 | 31.70 |
| 41 | Nutakki Ashok | 3833445 | 001 | 1,81,620.58 | 32.10 |
| 42 | Pagadala Sujatha | 7107953 | 001 | 1,21,806.26 | 21.10 |
| 43 | Pasupuleti Lurdhamma | 7685559 | 001 | 2,42,532.40 | 42.60 |
| 44 | Ponnaganti Rambabu | 7755917 | 003 | 16,94,877.86 | 295.40 |
| 45 | Poola Jyothirmayee | 7375601 | 003 | 8,40,021.74 | 151.10 |
| 46 | Pulivarthi Lakshmi | 1436991 | 005 | 12,48,848.78 | 249.90 |
| 47 | Ravuri Sambasiva Rao | 7980512 | 003 | 15,26,664.64 | 261.00 |
| 48 | Shaik Mabu Subhani | 7691583 | 002 | 2,12,489.64 | 37.40 |
| 49 | Shaik Mohammad Vikharuddin | 7474184 | 001 | 1,73,039.62 | 29.00 |
| 50 | Shaik Reshma | 4266455 | 002 | 7,27,011.30 | 126.00 |
| 51 | Shaik Sharifa | 7232935 | 002 | 20,42,072.64 | 362.50 |
| 52 | Shaik Vaheeda | 7839439 | 001 | 4,15,353.44 | 73.00 |
| 53 | Tadikonda Aparna | 7747715 | 002 | 6,55,928.48 | 113.50 |
| 54 | Varikuti Raghuram | 7266138 | 002 | 2,92,048.76 | 51.20 |
| 55 | Venkatesh Babu Dukka | 8107560 | 002 | 7,20,113.24 | 128.60 |
| | **NELLORE** | | | | |
| 56 | Akkayagari Narasimha | 7307524 | 002 | 4,23,297.50 | 78.10 |
| 57 | Akunuri Panduranga | 3844017 | 006 | 13,57,960.95 | 272.20 |
| 58 | Maramreddy Vinay | 7869042 | 001 | 1,46,841.14 | 26.00 |
| 59 | Sasikala Upinerthi | 4009585 | 001 | 5,40,325.26 | 95.00 |
| | **BHIMAVARAM** | | | | |
| 60 | Appana Bhanu Kuamr | 4390434 | 003 | 3,99,810.70 | 73.50 |
| 61 | Bala Murali Krishna Guduru | 3019431 | 001 | 1,97,277.04 | 35.60 |
| 62 | Bhupathiraju Krishnam Raju | 3853595 | 008 | 44,88,632.06 | 759.30 |
| 63 | Boddu Rajesh | 7953858 | 004 | 9,89,764.32 | 170.10 |
| 64 | Bollam Mani Venkata Rayudu | 4593027 | 003 | 3,67,249.74 | 64.30 |
| 65 | Bondada Santhi Kejiya | 4598717 | 002 | 5,43,471.53 | 93.80 |
| 66 | Cheedy Rambabu | 7387863 | 003 | 21,84,124.22 | 386.30 |
| 67 | Chelamkuri Vishnu Murthy | 7263964 | 003 | 26,24,017.68 | 480.00 |
| 68 | Chinnam David | 7111241 | 003 | 2,13,818.31 | 37.80 |
| 69 | Desabathula Rutu Kumari | 7303721 | 001 | 3,95,672.92 | 69.50 |
| 70 | Gottumukkula Usha Rani | 8128204 | 001 | 7,10,798.55 | 124.00 |
| 71 | Indukuri Suryakumari | 4521541 | 001 | 5,96,944.22 | 103.70 |
| 72 | Injeti Syam Babu | 4583426 | 001 | 1,15,201.62 | 20.20 |
| 73 | Lingampalli Satidevi | 4392652 | 002 | 2,04,976.28 | 36.00 |
| 74 | Malladi Radha Krishna | 4560280 | 004 | 4,29,890.93 | 81.10 |
| 75 | Mantena Suneeta | 7221530 | 001 | 15,83,882.28 | 278.30 |
| 76 | Mylavarapu Subrahmanya Sastry | 4433996 | 003 | 12,69,355.73 | 215.90 |
| 77 | Pali Aswani | 4527236 | 005 | 4,75,718.22 | 85.20 |
| 78 | Penmetsa Prasanthi | 3958160 | 001 | 9,57,076.34 | 221.60 |
| 79 | Pichikala Sravanthi | 4410255 | 004 | 7,87,473.16 | 136.20 |
| 80 | Pokala Satyanarayana | 4231729 | 005 | 11,93,287.26 | 204.00 |
| 81 | Puchakayala Shyam Sundarababu | 4052112 | 002 | 5,30,567.72 | 98.40 |
| 82 | Pulagam Varalakshmi | 4806766 | 001 | 1,04,687.18 | 18.40 |
| 83 | Sanakam Ramakrishna | 4800487 | 001 | 1,17,331.98 | 20.60 |
| 84 | Suragana Sunitha | 7060443 | 002 | 23,25,723.53 | 480.40 |
| 85 | Talakayala Karunakar | 4416191 | 003 | 3,03,107.87 | 88.80 |
| 86 | Talakayala Suresh | 4431663 | 002 | 1,47,432.62 | 29.30 |
| 87 | Tamadari Veerabhadram | 7912890 | 001 | 1,96,618.62 | 34.10 |
| 88 | Thalupuri Balaji | 7653158 | 002 | 7,32,901.80 | 129.00 |
| 89 | Thalupuri Lakshmi | 8142478 | 001 | 6,26,504.06 | 110.00 |
| 90 | Thalupuri Lavnya | 7742999 | 001 | 7,93,061.14 | 139.30 |
| 91 | Undi Lidiya Grace | 8124248 | 003 | 8,28,017.66 | 140.40 |
| 92 | Veera Venkata Ramana Satyanarayana | 3878517 | 001 | 8,24,266.62 | 143.20 |
| | **RAJAMUNDRY** | | | | |
| 93 | Bommidi Srinivas | 7350908 | 002 | 1,90,314.80 | 33.10 |
| 94 | Bommidi Vinaya Kumari | 4325343 | 001 | 2,32,858.22 | 41.00 |
| 95 | Gadilli Apparao | 2817117 | 005 | 8,07,261.98 | 144.90 |
| 96 | Ganduboyina Satyanarayana Murthy | 2676714 | 003 | 12,63,215.62 | 222.00 |
| 97 | Gudhimellatirumala Devi Chandrika | 7339935 | 001 | 2,58,938.28 | 45.60 |
| 98 | Kolli Naga Sitha | 1555820 | 004 | 30,18,742.78 | 523.50 |
| 99 | Korukonda Rama Krishna | 7324243 | 001 | 2,80,543.32 | 52.30 |
| 100 | Mallidi Darshita Ramya | 8122088 | 001 | 1,23,311.08 | 21.40 |
| 101 | Neduri Timothy Samuel Babu | 3048348 | 002 | 3,02,916.74 | 58.20 |
| 102 | Sayyapu Bala Tripura Sundari Devi | 4681288 | 001 | 2,11,116.20 | 40.50 |
| 103 | Vaddi Anantha Lakshmi | 7177814 | 003 | 8,49,842.26 | 338.30 |
| | **VISAKHAPATNAM** | | | | |
| 104 | Alla Satish Kumar | 7575231 | 002 | 51,96,452.14 | 897.70 |
| 105 | Annamareddy Ammaji | 8119391 | 001 | 25,97,863.60 | 461.00 |
| 106 | Ashalatha Attada | 7422145 | 001 | 24,72,128.52 | 435.00 |
| 107 | Attada Sudhakar | 7421498 | 002 | 19,92,435.32 | 350.60 |
| 108 | Chebrolu Nalini Priya | 7463805 | 001 | 5,56,849.42 | 128.00 |
| 109 | Chitikireddy Praveenkumar Chitikireddy | 4917212 | 002 | 2,86,794.36 | 51.90 |
| 110 | Dwaram Padmavathi | 4031012 | 001 | 1,29,095.20 | 22.80 |
| 111 | Gadili Prasad | 7635724 | 001 | 1,13,442.94 | 20.00 |
| 112 | Gangupama Roja | 7319763 | 002 | 3,42,066.60 | 59.50 |
| 113 | Ghatty Sudhakar | 7622540 | 001 | 1,21,594.40 | 21.70 |
| 114 | Gollavilli Venkata Narasinga Rao | 4825569 | 003 | 6,19,677.92 | 108.60 |
| 115 | Gorle Lakshmi | 8122110 | 001 | 6,81,020.24 | 121.00 |
| 116 | Gorle Maridayya | 8107681 | 001 | 3,36,203.02 | 59.00 |
| 117 | Hemantha Ravi Kumar Singireddy | 3948367 | 006 | 3,43,365.04 | 71.80 |
| 118 | Kalla Prasanna | 8103340 | 003 | 3,87,093.72 | 71.70 |
| 119 | Kasarapu Preetham Kumar | 4784622 | 002 | 3,14,445.90 | 62.10 |
| 120 | Kella Krishna | 7384191 | 018 | 18,16,088.89 | 357.40 |
| 121 | Kiran Kumar | 7098842 | 001 | 68,720.62 | 14.00 |
| 122 | Kommula Bhargav Vamsi | 7706206 | 001 | 1,02,129.40 | 18.00 |
| 123 | Kondru Krishna | 4064356 | 002 | 2,06,724.00 | 41.00 |
| 124 | Kunda Srinivasarao | 4788410 | 001 | 3,88,533.44 | 68.00 |
| 125 | Kundrapu Pydi Raju | 4626207 | 003 | 5,80,339.02 | 113.50 |
| 126 | Lakkoju Sekhar | 7305351 | 004 | 6,13,689.63 | 112.10 |
| 127 | Lalam Gangadevi | 7874167 | 001 | 26,92,487.74 | 474.00 |
| 128 | Lalam Satyanarayana | 7871963 | 002 | 13,85,859.42 | 247.70 |
| 129 | Mangi Geethika | 4952287 | 001 | 85,554.48 | 15.00 |
| 130 | Mangi Ramakrishna | 8139584 | 003 | 4,55,675.26 | 81.20 |
| 131 | Mangi Satyavathi | 8119525 | 002 | 4,81,981.00 | 85.20 |
| 132 | Mantha Satyanarayana | 8217043 | 003 | 11,58,220.24 | 214.30 |
| 133 | Marganapadma Santhosh Kumari | 7795772 | 001 | 1,88,268.84 | 39.10 |
| 134 | Maroju Srinu | 7774902 | 002 | 5,53,005.84 | 108.80 |
| 135 | Namala Gnaneswari Sirisha | 8127230 | 005 | 8,03,920.60 | 141.20 |
| 136 | Nila Madhav Padhy | 4217883 | 002 | 9,21,646.48 | 164.50 |
| 137 | Noonela Ratna Kiran | 7357454 | 001 | 6,43,445.86 | 110.50 |
| 138 | Paisagi Lakshminarayana | 7996542 | 001 | 2,50,066.86 | 43.10 |
| 139 | Pasimi Bhavani | 7941637 | 001 | 3,44,234.08 | 61.60 |
| 140 | Pasupuleti Sai Subramanyam | 4056649 | 002 | 3,18,479.94 | 55.70 |
| 141 | Peddoju Krupanand Babu | 7216351 | 025 | 53,08,201.38 | 977.00 |
| 142 | Peddoju Nirmal Kumar | 7611299 | 025 | 57,40,594.08 | 1,064.30 |
| 143 | Penumatsa Padmavathi | 7861080 | 003 | 25,47,184.10 | 435.80 |
| 144 | Pidugu Durga | 7871635 | 002 | 6,86,480.14 | 121.00 |
| 145 | Pulagam Srinivas Reddy | 4185597 | 002 | 5,70,146.36 | 101.00 |
| 146 | Raja Sekhar Meesala | 4865114 | 002 | 20,98,487.34 | 400.90 |
| 147 | Ravi Kumar Ayyalasomayajula | 7973093 | 001 | 2,42,974.06 | 42.50 |
| 148 | Sadaram Munna | 8122959 | 001 | 1,72,859.58 | 30.00 |
| 149 | Saraswathi Dunga | 7649801 | 001 | 6,80,119.32 | 125.80 |
| 150 | Simhadri Sankar | 7400774 | 003 | 8,47,072.08 | 167.10 |
| 151 | Singampalli Pydiraju | 7713657 | 002 | 13,55,939.44 | 246.00 |
| 152 | Sundi Rajyalakshmi | 7923622 | 003 | 8,57,910.11 | 149.20 |
| 153 | Sureddi Girija Rani | 8116612 | 002 | 8,12,708.24 | 140.50 |
| 154 | Teki Rajesh | 7766342 | 002 | 4,55,552.70 | 82.30 |
| 155 | Vanapalli Veeri Babu | 4157891 | 002 | 2,92,672.68 | 50.90 |
| 156 | Varadapureddy Varaprasad | 3475186 | 003 | 18,63,996.70 | 325.80 |
| 157 | Velaga Siva Manikanta | 8214852 | 003 | 22,05,488.06 | 406.20 |
| | **NARSIPATNAM** | | | | |
| 158 | Adigarla Appalanarsimha Murthy | 7437829 | 002 | 8,03,268.72 | 139.90 |
| 159 | Adigarla Naidu | 7418537 | 001 | 9,78,402.22 | 169.80 |
| 160 | Animireddi Soma Satya Akhil Kumar | 4642221 | 003 | 3,22,492.12 | 56.80 |
| 161 | Ankamreddy Siva Kumar | 4947344 | 001 | 2,17,450.54 | 37.90 |
| 162 | Appikonda Appalanarasamma | 7756686 | 003 | 9,90,485.07 | 194.80 |
| 163 | Babu Rambabu | 4478048 | 004 | 2,68,828.32 | 47.40 |
| 164 | Balepalli Yesubabu | 7920550 | 004 | 8,94,239.02 | 151.60 |
| 165 | Bangaru Venkunaidu | 7846348 | 003 | 3,64,068.80 | 62.10 |
| 166 | Bejawada Balaramakrishna | 7529692 | 001 | 4,01,567.10 | 69.80 |
| 167 | Bypalli Rajesh | 7358857 | 002 | 2,06,124.15 | 39.30 |
| 168 | Chinthala Suryakantha | 8123917 | 001 | 5,92,070.26 | 103.00 |
| 169 | Gavireddi Rajeswari | 7601344 | 001 | 84,734.25 | 17.20 |
| 170 | Gudala Siva | 4946262 | 001 | 1,86,161.08 | 32.50 |
| 171 | Gudaparthi Srirammurthy | 7640210 | 001 | 11,35,627.96 | 200.40 |
| 172 | Kagitha Baburao | 4669299 | 001 | 1,07,617.82 | 19.00 |
| 173 | Kasavaraju Malleswara Rao | 7598012 | 001 | 3,07,941.28 | 53.50 |
| 174 | Kasireddy Sathibabu | 7427914 | 004 | 2,63,244.36 | 54.60 |
| 175 | Katta Ramana | 8138688 | 001 | 3,63,747.80 | 64.10 |
| 176 | Kollana Kondalarao | 7847552 | 001 | 10,09,584.40 | 178.50 |
| 177 | Konda G V P Naidu | 4812819 | 001 | 1,44,874.29 | 29.00 |
| 178 | Koruprolu Rajyalakshmi | 4773973 | 003 | 9,36,652.22 | 184.80 |
| 179 | Kosuri Narasimha Murty | 7871571 | 001 | 2,23,263.06 | 39.30 |
| 180 | Kotte Tharun | 7361541 | 001 | 1,63,288.78 | 28.40 |
| 181 | Lalam China Naidu | 7612904 | 002 | 4,94,902.46 | 84.80 |
| 182 | Londa Lovaraju | 7707564 | 005 | 7,88,907.48 | 139.10 |
| 183 | Makireddi V S D L Pattabhi | 8142943 | 002 | 6,65,504.82 | 124.70 |
| 184 | Murukurthi Ramana | 4764502 | 001 | 1,14,315.40 | 19.30 |
| 185 | Nallabelli Laxmi | 7412626 | 001 | 13,08,669.72 | 231.00 |
| 186 | Neetipalli Srinivasu | 4468786 | 001 | 4,06,939.26 | 70.70 |
| 187 | Pediredla Anil Kumar | 7389248 | 003 | 8,59,745.22 | 150.10 |
| 188 | Pitla Laxmi | 4381179 | 001 | 1,54,811.80 | 27.00 |
| 189 | Polireddy Rama Venkata Narayana | 4625146 | 002 | 3,52,878.56 | 62.20 |
| 190 | Polisetti Gopalakrishna | 8116412 | 003 | 32,33,331.38 | 546.90 |
| 191 | Rajupudi Varahalababu | 8107942 | 002 | 2,48,531.14 | 44.00 |
| 192 | Rayapureddi Chinarama Murthy | 7494803 | 003 | 15,67,771.54 | 275.40 |
| 193 | Rongala Kishore | 7580018 | 002 | 3,74,626.64 | 67.00 |
| 194 | Salapu Narayanamma | 7713825 | 001 | 2,81,442.90 | 51.30 |
| 195 | Soma Sekhar Gummadi | 7398048 | 001 | 1,82,016.68 | 32.00 |
| 196 | Surla Narasimhamurthy | 7693458 | 002 | 11,94,932.64 | 210.50 |
| 197 | Tadapatla Kanthamani Tadapatla | 7406432 | 001 | 6,79,620.06 | 120.00 |
| 198 | Taruthuri Ramesh | 7603967 | 001 | 1,23,047.06 | 21.30 |
| 199 | Ulabala Rajunaidu | 7449228 | 005 | 9,96,387.74 | 189.50 |
| 200 | Vemagiri Aruna Kumari | 7385007 | 002 | 8,02,511.94 | 140.80 |
| 201 | Voruganti Nagamani | 7576497 | 002 | 3,50,309.86 | 61.90 |
| 202 | Yelamanchili Lakshmi | 7626343 | 001 | 5,66,661.82 | 100.00 |
| 203 | Yettula Nooka Raju | 7336365 | 001 | 40,601.36 | 8.00 |
| | **VIZIANAGARAM** | | | | |
| 204 | Allaboina Bhanuprasad | 4540500 | 001 | 93,667.43 | 16.50 |
| 205 | Bandi Prasad | 7592174 | 001 | 1,48,326.14 | 26.20 |
| 206 | Bondapalli Sesha Giri | 8115387 | 002 | 2,83,346.02 | 52.80 |
| 207 | Bonela Raviraja | 8112215 | 001 | 3,61,360.96 | 70.20 |
| 208 | Burada Nagabhushanarao | 7837781 | 001 | 6,79,822.24 | 121.70 |
| 209 | Chinthada Girish Kumar | 4678257 | 001 | 1,36,932.30 | 24.00 |
| 210 | Duppada Jyothi | 7710661 | 001 | 6,83,769.24 | 120.00 |
| 211 | Duvvarapu Lakshmi | 8106234 | 002 | 6,08,754.08 | 105.80 |
| 212 | Duvvarapu Srinivasa Rao | 8106180 | 001 | 8,37,507.46 | 145.20 |
| 213 | Gokavarapu Sai Sudha | 4577712 | 002 | 4,68,666.08 | 88.20 |
| 214 | Jannu Santhoshi | 4600500 | 001 | 99,715.04 | 18.10 |
| 215 | Kalla Rambabu | 4518436 | 001 | 5,17,171.78 | 93.00 |
| 216 | Manda Vasudevarao | 4765488 | 005 | 7,32,966.05 | 131.50 |
| 217 | Meegada Srinivasu | 4943494 | 001 | 1,31,989.56 | 24.70 |
| 218 | Mendu Vishuvardhan | 8128521 | 002 | 2,90,664.34 | 52.70 |
| 219 | Mudhunuru Narasimharaju | 4391879 | 001 | 26,92,591.48 | 462.60 |
| 220 | Munikoti Bharani Gopal | 7803867 | 001 | 1,97,362.49 | 34.30 |
| 221 | Nadipena Laxmi | 4591098 | 002 | 7,62,459.70 | 143.80 |
| 222 | Narindi Kalyani | 4684630 | 001 | 8,23,141.30 | 144.70 |
| 223 | Pedada Narayana Murthy | 7749420 | 001 | 1,64,696.10 | 29.00 |
| 224 | Potnuru Madhavi | 7460662 | 001 | 2,55,927.96 | 45.10 |
| 225 | Sampadarao Ramesh | 4777847 | 002 | 3,80,766.94 | 67.50 |
| 226 | Sangireddi Santosh | 7828865 | 002 | 7,94,274.72 | 140.00 |
| 227 | Sariki Sri | 8109950 | 002 | 26,27,949.21 | 456.90 |
| 228 | Srinadhu Geetha Sadhana | 4477198 | 002 | 8,13,259.62 | 145.80 |
| 229 | Suresh Purohit | 4612142 | 002 | 5,36,229.32 | 95.90 |
| 230 | Talada Yerraiah | 7715571 | 004 | 7,99,424.44 | 140.10 |
| 231 | Tchaduvula Dilleswara Rao | 4659367 | 003 | 3,78,392.80 | 70.30 |
| 232 | Thalachitla Ramesh | 7617154 | 003 | 20,84,943.60 | 370.10 |
| 233 | Vazrapu Kurmanadham | 7977124 | 002 | 18,92,588.32 | 350.70 |
| | **KAKINADA** | | | | |
| 234 | Danthuluri Suresh Kumar Raju | 7868979 | 001 | 90,051.80 | 15.80 |
| 235 | Gullipalli Rambabu | 4948951 | 001 | 1,34,857.68 | 23.40 |
| 236 | Katikidala Sudharani | 7847600 | 004 | 7,44,987.86 | 129.20 |
| 237 | Kelamgi Kamaraju | 4680599 | 003 | 4,44,469.78 | 76.90 |
| 238 | Kotha Chandini | 8129773 | 001 | 65,645.74 | 11.50 |
| 239 | Koyya Baburao | 7740560 | 001 | 1,25,723.86 | 21.80 |
| 240 | Marneedi Suresh | 7373311 | 002 | 5,17,317.38 | 90.80 |
| 241 | Moka Sandeep | 7631674 | 003 | 2,75,219.48 | 53.00 |
| 242 | Mosa Dhanalakshmi | 7873338 | 001 | 2,42,879.58 | 41.20 |
| 243 | Mutyum Ravikumar | 8141277 | 001 | 1,36,776.12 | 24.00 |
| 244 | Pandiripalli Satya Nagamani | 8137441 | 001 | 2,55,166.20 | 44.70 |
| 245 | Perumalla Ramani | 7868816 | 002 | 4,19,184.30 | 72.80 |
| 246 | Pinapothu Rama Dharma Teja | 8113789 | 004 | 7,88,053.16 | 135.90 |
| 247 | Ponnaganti Devi Varaprasad | 4676748 | 001 | 9,86,258.19 | 172.80 |
| 248 | Rayudu Nageswara Rao | 8121559 | 002 | 3,28,205.22 | 57.00 |
| 249 | Tamarala Kodanda Rao | 7600715 | 003 | 9,90,597.09 | 164.80 |
| 250 | Tummalapalli Satya Ramakrishna | 7703487 | 001 | 21,18,376.57 | 365.30 |
| 251 | Uddaraju Priyadarshini | 7496394 | 001 | 2,35,058.26 | 40.80 |
| 252 | Vithanala Devi | 8124463 | 002 | 2,70,365.04 | 46.80 |
| 253 | Vundru Sudhakar | 7584003 | 001 | 1,39,318.06 | 24.50 |
| 254 | Yenugupalli Krishna | 7840056 | 001 | 5,99,984.86 | 104.00 |
| | **RAMACHANDRAPURAM** | | | | |
| 255 | Abbireddy Satyanarayana | 7393758 | 001 | 3,31,710.26 | 59.00 |
| 256 | Adapa Aruna Devi | 8116706 | 001 | 95,113.36 | 16.30 |
| 257 | Anusuri Srinivasarao | 4674520 | 005 | 6,28,159.28 | 113.90 |
| 258 | Baddireddi Lova Manikanta Prasad | 7361812 | 002 | 4,16,478.46 | 71.30 |
| 259 | Baddireddy Srinivas | 4453409 | 002 | 2,78,713.70 | 55.50 |
| 260 | Bunga Dayal Sharma | 7518070 | 002 | 3,67,558.20 | 62.90 |
| 261 | Chintala Pudi Sathish | 7380300 | 001 | 4,08,607.14 | 71.80 |
| 262 | Gollapalli Bala Venkata Karuna Satya Rani | 8128179 | 003 | 7,67,836.25 | 134.50 |
| 263 | Jonna Ku Ti Anantalakshmi | 4800292 | 003 | 2,27,451.78 | 40.30 |
| 264 | Kamidi Damayanthi | 8134604 | 002 | 3,28,427.26 | 57.80 |
| 265 | Katta Suresh Manikantha | 7389743 | 001 | 1,83,727.76 | 31.90 |
| 266 | Kattula Srinu | 7768370 | 001 | 1,33,959.98 | 24.50 |
| 267 | Komarina Siva Kumari | 8134164 | 002 | 7,16,923.50 | 123.20 |
| 268 | Komarina Vineeth | 4458446 | 002 | 2,44,253.04 | 43.00 |
| 269 | Lanka Appanna | 4511801 | 003 | 3,94,819.34 | 70.20 |
| 270 | Mamidala Venkateswarao | 8116857 | 006 | 32,91,716.26 | 582.50 |
| 271 | Marella Madhukar | 8117119 | 001 | 92,105.24 | 19.70 |
| 272 | Medisetti Chandini | 8128115 | 003 | 2,60,971.35 | 45.60 |
| 273 | Mortha Veerraju | 7838811 | 001 | 2,56,762.14 | 45.00 |
| 274 | Mutyala Sri Naga Varalakshmi | 4537300 | 003 | 7,75,782.16 | 135.20 |
| 275 | Mutyala Srinivasa Varma | 8134419 | 001 | 1,14,235.62 | 20.00 |
| 276 | Nalamati Sivannarayana | 4485874 | 001 | 1,33,591.94 | 23.40 |
| 277 | Nallamilli Sri Dhanakoti Venkata Satyanarayana Reddy | 7561967 | 001 | 2,18,932.92 | 39.00 |
| 278 | Nammi Bhuvaneswari | 8138203 | 001 | 1,38,853.36 | 24.40 |
| 279 | Narla Venkata Raju | 4407975 | 003 | 12,24,736.14 | 216.90 |
| 280 | Padala Durga | 7600979 | 004 | 2,67,787.20 | 48.10 |
| 281 | Panasa Venkata Durgarao | 4739469 | 004 | 7,10,697.92 | 123.20 |
| 282 | Pechhetti Srinuvasu | 8138276 | 001 | 1,14,653.96 | 20.10 |
| 283 | Perabattula Durgaprasad | 7416889 | 002 | 2,68,618.84 | 48.20 |
| 284 | Peruri Srinivasu | 7369995 | 002 | 6,11,741.13 | 107.20 |
| 285 | Puramsetti Veera Venkata Satyanarayanamurthi | 7839417 | 002 | 4,92,137.84 | 84.40 |
| 286 | Ravi Chand N | 7382061 | 001 | 9,87,944.98 | 179.80 |
| 287 | Sunkara Srinivasu Rao | 7505196 | 002 | 1,79,503.66 | 31.40 |
| 288 | Tatapudi Rambabu | 7928254 | 002 | 5,26,006.32 | 89.70 |
| 289 | Uppalagupata Rajesh | 4432956 | 005 | 2,77,507.78 | 50.90 |
| 290 | Vakalapudi Satish Kumar | 4493879 | 001 | 8,43,845.16 | 148.00 |
| 291 | Vasamsetti Devi | 8122538 | 004 | 7,88,950.46 | 138.00 |
| 292 | Velugubantla Rajesh | 7747851 | 002 | 4,00,625.02 | 70.70 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in.

**Andhra Pradesh | 04.03.2025** **Sd/- Authorized Officer, CSB Bank**


# మూడు రాజధానులు ఆనాటి మా విధానం

- మండలిలో విపక్ష నేత బొత్స వెల్లడి



**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** మూడు రాజధానులే ఆనాటి తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు వైకాపా ప్రకటించింది. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు... ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. అమరావతి శ్మశానంలా ఉందంటూ గతంలో తాను వ్యాఖ్యానించడం నిజమేనని అంగీకరించిన బొత్స.. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి అలా మాట్లాడానంటూ చెప్పుకొచ్చారు. శాసన మండలిలో ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాడీవేడి సంవాదం సాగింది.'మంత్రి అచ్చెన్నాయుడు నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. సుదీర్ఘ రాజకీయాలు చేసిన అనుభవం నాకు ఉందని అచ్చెన్నాయుడికి తెలుసు. మేం గాలికి వచ్చామని మంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం. ఆయన తన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలని అన్నారు. 2014 - 19 ఇళ్లు కట్టిన వారికి మా ప్రభుత్వ హయాంలో బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చాం. అర్హత లేకుండా కట్టుకుని బిల్లులు కావాలన్న వారికి మాత్రమే ఇవ్వలేదు. కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో ఇవ్వలేదని చెప్పటం సరికాదు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చింది. మా పార్టీ వాళ్ళకే పనులు, పథకాలు ఇవ్వాలని మా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని బొత్స అన్నారు.

# పోసాని కృష్ణమురళికి 10 రోజుల రిమాండ్

- నరసరావుపేట కోర్టు ఆదేశాలు



**నరసరావుపేట, మార్చి3 (నినాదం న్యూస్):** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, పోసానిపై మరో కేసు నమోదైంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

- బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనులపై చర్చ
- ఐదు ఎమ్మెల్సీ పదవులపైనా ఇరు నేతల చర్చ



**అమరావతి, మార్చి3 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు. ఆయన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నట్లు పవన్ అభిప్రాయపడ్డారు. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. దాదాపు గంటపాటు వీరి భేటీ కొనసాగింది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు ఛాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## పొదిల పార్వతి మృతికి నివాళులు



**ఖమ్మం, మార్చి03(నినాదం న్యూస్):** టేకులపల్లి బిఆర్ఎస్ నాయకుడు పొదిల పాపారావు సతీమణి పార్వతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిఏ రవికిరణ్,నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్..కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి,బిసి సెల్ అధ్యక్షుడు మేకల సుగుణ రావు,మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్,నాయకులు దొంగల తిరుపతి రావు,హరికృష్ణ,శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయండి




**ఖమ్మం, మార్చి 03( నినాదం న్యూస్):** మార్చి 11న ఖమ్మంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటనోద్యమ సారధి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతిని నిర్వహిస్తున్నామని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గౌని ఐలయ్య లు తెలిపారు. సోమవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ 60వ దశకం చివరి కాలంలో ప్రపంచంలోను, భారతదేశంలోనూ విప్లవాల ప్రభంజనం వేసిన కాలంలో దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యమ్నాయ పోరాట పంథను నిర్మాణాన్ని ఎజెండాగా మన ముందుంచిందని, ఈ పోరాట ప్రభావంతో విప్లవాల వెలువ పెల్లుబికిందని, ఈ ప్రభావాలతో కొనసాగిందే గోదావరిలోయ గిరిజన రైతాంగ ప్రతిఘటనోద్యమమని ఈ పోరాటాలు దేశంలోని యువతను మేల్కొల్పాయని, ఆ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) సాధారణ విద్యార్థినుండి విప్లవోద్యమ నిర్మాణానికి మారుపేరుగా రూపొందాడని అన్నారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 11న ఉదయం 11 గంటలకు జడ్పీ సెంటర్ నుంచి భక్త రామదాసు కళా క్షేత్రం వరకు ప్రదర్శన అనంతరం సభను నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో %జూ× (వీ–ూ%) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, అరుణోదయ నాగన్న, డేవిడ్ కుమార్ , ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు వై.ప్రకాష్, ఎస్.కే.సుభాన్ , శీలం సుదర్శన్ , పి.విప్లవ్ కుమార్ , ఐ.వెంకన్న , వివి.రావు, కే.సురేష్ , పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, (నినాదం న్యూస్):** మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను శ్రీ ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ గారు, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ గారు, కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉష్శ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ గారు కార్యదర్శి మోదుగు వేలాద్రి గారు ట్రెజరర్ కే శేషు ప్రసాద్ గారు హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ గారు ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు గారు హాజరయ్యారు.మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్ణ, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్వతి దశదినకర్మలో పాల్గొన్న దయాకర్ రెడ్డి, మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, మార్చి03(నినాదం న్యూస్):** యాదవ సంఘం నాయకులు పొదిల చిన్న పాపారావు సతీమణి పొదిల పార్వతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఈరోజు జరిగిన వారి దర్శన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తోడుగా నీడగా ఇన్నాళ్లు తనతో జీవితాన్ని పంచుకొని చివరి దశలో సతీమణిని కోల్పోవడం దురదృష్టకరమని, విచారం వ్యక్తం చేశారు పాపారావును, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, కొత్త పింఛన్లు మంజూరు అవుతాయని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, గోసు మధు, తోడేటి లింగ రాజు, పొదిల సతీష్, పొదిల తిరపయ్య పొదిల భూపతి, పల్లపాటి పుల్లారావు పొదిల బిక్షం పొదిల పాపారావు, మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, పొదిల రాజు, నవ్య పొదిల రాము , చిలకల లత శ్రీ, నాగరాజు మీగడ అంజయ్య , గడ్డం రామయ్య మరియు తదితర బంధు మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- **ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, మార్చి03(నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## కబ్జాల నాగరాజు.. నీ అక్రమాల లెక్క తేలుస్తాం

- **బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజుపై కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్**



**ఖమ్మం, మార్చి 03(నినాదం న్యూస్):** కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పి శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు. సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించారు.నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు.ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు.రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్ లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు. పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్ గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తొలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు.సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై.. చర్యలు తీసుకోవాలి



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** నిజామబాద్ నగరంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా హోర్డింగ్లు ఏర్పాటు చేస్తూ, ప్రచారాలు నిర్వహిస్తూ,అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నిజామబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ నగరంలో విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రీ ప్రైమరీ,హై స్కూల్,షిఫ్టింగ్ లో లేకుండానే భవన నిర్మాణాలు ,నిర్మాణ దశలో ఉండగానే అడ్మిషన్లు ఓపెన్ అంటూ అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తున్న ఉన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో అనుమతులు లేకుండా నడుస్తున్న స్కూల్ లపై విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని వాటి ఓటింగ్ తొలగించాలని పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన బోర్డును తీసివేయాలని అలాంటి స్కూళ్లకు అనుమతులు ఇవ్వకూడదని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఏ జిల్లా అధ్యక్షురాలు మేఘన,జిల్లా ఉపాధ్యక్షులు ప్రవళిక,జిల్లా సహాయ కార్యదర్శి హర్షిత,జిల్లా నాయకులు నిఖిత,స్నేహ ,వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2

- **10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాల వ్యవహారం ఏసీబీ రైడ్ తో వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ లోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2 సి. హెచ్.శ్రీరామరాజు అతని కార్యాలయ స్వీపర్ రంగ్ సింగ్ ద్వారా నిజామాబాద్ నగరంలోని ఓపెన్ ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ రూ. 10 వేల లంచాన్ని డిమాండ్ చేశారు. డబ్బులు లంచం ఇవ్వలేని బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యాలయంలోని స్వీపర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఈ మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇరువురిని నాంపల్లిలోని ఏసీబీ న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. లంచం కోసం వేదించే వారు సమాచారాన్ని ఏసీబీకి అందించాలని డీఎస్పీ కోరారు.



రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, మార్చి03(నినాదం న్యూస్):** ఖమ్మం నగర పరిధిలోని 10 డివిజన్లోని ఇంద్రానగర్ సుందరయ్య నగర్ కాలనీ వాసులు గుండ్లపల్లి శ్రీనివాసరావు బీసీ జేఏసీ, నాయి బ్రాహ్మణ ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నాయకులు చావా నారాయణ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు కాలనీవాసులు మాట్లాడుతూ నారాయణరావు ఎల్లవేళలా మాకు అన్ని విధాలుగా అండగా ఉంటూ మాకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం చూపుతూ మా కాలనీ అభివృద్ధికి, మాకు అన్ని విధాలుగా సహకరించిన చావా నారాయణ రావు జన్మదిన వేడుకలను మా కాలనీవాసుల సమక్షంలో జరుపుకొనడం మాకు చాలా ఆనందంగా ఉందని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాలనీవాసులు కోరుతున్నాం చావా నారాయణ రావు మాట్లాడుతూ నేను గత కొన్ని సంవత్సరాలుగా డివిజన్ లోని ప్రజల సమస్యలపై నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటున్నానని మరల మీకు నా శక్తి వంచన లేకుండా డివిజన్ అభివృద్ధి విషయంలో అలాగే మీ అందరికీ సేవ చేసుకునే విషయంలో మీకు అందుబాటులో ఉంటానని నా జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన కాలనీవాసులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు గుండ్లపల్లి పుణ్యవతి ఎండి హుస్సేన్ బి షేక్ జావిద్ ఎండి యాకూబలి శీలం వెంకటేశ్వర్లు ఎస్ కే మూసా మౌనిక గోర్బి లక్ష్మి పద్మ మేకల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ భారిన పడకుండా.. జాగ్రత్తలు తీసుకోవాలి

- **ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్‌కుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** సెక్స్ వర్కర్లు కారణాలేవైనా ఈ వృత్తిని ఎంచుకోని కుటుంబ పోషణ చేసుకోవడం జరుగుతుందని, కుటుంబ పోషణతో పాటు తమ ఆరోగ్య రీత్యా, కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహాయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వైద్య, ఉపాధి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు., అలాగే భవిష్యత్ తరాలు ఈ వృత్తిలోకి రాకుండా చూసుకునే బాధ్యత మీపై ఉందని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లోని న్యూ అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, డీపీఎం సుధాకర్, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇతర కారణాలతోనైనా ఈ వృత్తిలోకి రావడం జరిగిందన్నారు. ఈ వృత్తి ద్వారా మీ కుటుంబ బాధ్యత పోషణ చేస్తున్నప్పటికీ మీ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని సూచించారు. ఎయిడ్స్ భారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్య శాఖ డీహెచ్ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఎయిడ్స్ పరీక్షల అంబులెన్స్ జిల్లా కలెక్టర్ జిల్లా ఆధ్వర్యంలో తీసుకురావడం జరిగిందన్నారు. అయితే ఈ అంబులెన్స్ ద్వారా పరీక్షలతో పాటు లైంగిక సమస్యలు ,కౌన్సిలింగ్ అలాగే ఇతర సమస్యలు ఓ ప్రణాళికాబద్ధంగా పరీక్షించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్న వారి ఆరోగ్యల దృష్ట్యా జీవనోపాధి కోసం ఆర్థిక సహాయం కొన్ని లక్షల్లో వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా వ్యాపారాలు నడిపించుకునేందుకు కూడా ప్రత్యేక పథకం ద్వారా 50 వేల రూపాయల నుండి 5 లక్షల వరకు కూడా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు జి ఎన్ ఎం బాలరాజ్, జి ఎన్ ఎం మౌనిక, కౌన్సిలర్ అన్విత అకౌంట్స్ అధికారి విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటరీ జీవన్ రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయ గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**ఆళ్లపల్లి, మార్చి 3 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గొత్తికోయ గ్రామ ప్రజలకు పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో వెనుకబడిన ఆదివాసి గిరిజన ప్రజలకు టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్ చేతుల మీదుగా (దుప్పట్లు) రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, టిఎస్ఎస్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కండువాలు మార్చిన చరిత్ర రేవంత్ రెడ్డిది

- **బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీల కండువాలు మార్చిన చరిత్ర రేవంత్ రెడ్డికి ఉందని ఓటుకు నోటు కేసులో ఏ క్షణంలోనైనా తీర్పు వస్తే జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ రూ.1000 కోట్ల నిధుల పేరుతో హంగామ చేసిన ప్రభుత్వం శంకుస్థాపనలు మాత్రం రూ.550 కోట్లకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. శంకుస్థాపనలు చేయడం కాదు పనులు ఎంత కాలంలో పూర్తి చేస్తారో చెప్పకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని విమర్శించడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి కిషన్ రెడ్డి ఎదిగారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది శ్రమజీవుల ఆచూకీ లేక వారం రోజులైనా బాధ్యతగల ముఖ్యమంత్రి సందర్శించడానికి సమయం దొరకలేదని, మీరు చేసిన రూ.550 కోట్ల అభివృద్ధి పనుల్లో కేంద్రం వాటా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని, రైతు రుణమాఫీకి పదివేల కోట్లు అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కొరకు కిషన్ రెడ్డి ఇంటికి పోయి బతిమిలాడిన విషయాన్ని మరిచిపోవద్దని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి లేకపోతే మామునూరు ఎయిర్పోర్ట్, రీజినల్ రింగ్ రోడ్డు, దక్షిణభాగం హైదరాబాద్ మెట్రో, గిరిజన విశ్వవిద్యాలయం, రామగుండం ఎరువుల కర్మాగారం, పసుపు పసుపు బోర్డు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు అయ్యేవా అనే విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని అన్నారు. కిషన్ రెడ్డిపై చేసిన విమర్శలకు వెంటనే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వార్డ్ మెంబెర్ బిజెపిలో చేరిక




**నర్సంపేట, మార్చి 3(ని నాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ నల్లబెల్లి మండలం శనిగరం గ్రామనికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబెర్ కక్కెర్ల గోపి గౌడ్ బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన శనిగరం బీజేపీ నాయకులు బూర కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పట్ల విశ్వాసం,నమ్మకం కలిగి అన్ని వర్గాల ప్రజలు పార్టీలో చేరుతున్నానన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున్న చేరికలు జరగనున్నాయని ఈ చేరికలు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు విజయనికి సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తడుక అశోక గౌడ్ గారు,జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి గారు,మండల నాయకులు ఈర్ల నాగరాజు గారు,దికొండ సునీల్ గారు, మర్రి నాగరాజు గారు,తడుక బీమ్ గారు,మేడపల్లి ప్రవీణ్ గారు,తిమ్మాపురం శివ గారు, విగ్నేష్ గారు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




**నర్సంపేట, మార్చి 3(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండల కేంద్రం లోని సిద్ధార్థ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యార్థ సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఆదర్శంగా ఉండాలన్నారు. బాల్యం నుండే మంచి అలవాట్లును అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి. మేడి రమేష్ గౌడ్ , దామెర గణేష్ ,వళ్ల వేణు. గూగులోతు బద్రు, వైనాల రాజు, కళ్యాణ్ , ఆరే రాజు, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఖాల పరపతి సంఘం అధ్యక్షులుగా గోపాలకృష్ణ ఎన్నిక



**నర్సంపేట,మార్చి 3(నినాదం న్యూస్):** నర్సంపేట పాఖాల పత్రిక విలేఖరుల సంఘం అధ్యక్షులుగా కోదాటి గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం 8 వ వార్షికో త్సవం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సంఘం అధ్యక్షుడు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమ వారం ఘనంగా నిర్వహించారు.నర్సంపేట ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల అభివృద్దే లక్ష్యంగా గత 8 సంవత్సరాలు జర్నలిస్టుల పరపతి సహకార సంఘం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఒకరికొరకు పరస్పరం సహకారం చేసుకుంటూ ముందుపోవాలని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నికల అధికారులుగా పోడేటి అశోక్, కాసర్ల నరసింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా కోదాటి గోపాలకృష్ణ,కార్యదర్శిగా రడం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా పాలంచ సత్యనారాయణ, కోశాధికారిగా సామల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుల శ్రీనివాస్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా వేములపల్లి వెంకటరామయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పిట్టల కుమారస్వామి,శీలం రమేష్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్,తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్,కర్ల వెంకటరెడ్డి, మచ్చిక రమేష్ గౌడ్, పెండెం శివానంద్,జూలూరి హరిప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## అధిక ధరలను అరికట్టి సకాలంలో అందించాలి

**- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎండి అంజాద్ పాషా**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జిల్లాలో యూరియా అధిక ధరకు అమ్మకాలను అరికట్టి సకాలంలో రైతులకు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాల వలన గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం సుమారు 40 వేల ఎకరాలలో వరి సాగు అయిందని. మొక్కజొన్న ఇతర పంటలు వేయడం మూలంగా యూరియా అవసరం రైతాంగానికి ఎక్కువ అయిందన్నారు. రైతాంగం బలహీనత ఆసరా చేసుకొని రూ .300 నుండి రూ. 350 వరకు అధిక ధరకు యూరియా అమ్ముతున్నారని అన్నారు. జిల్లా రైతాంగానికి యూరియా సరఫరా చేసి సకాలంలో ప్రభుత్వ ధరకు అందించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, రైతు సంఘం నాయకులు మోడం రాజమౌళి, పోతిరెడ్డి సాంబయ్య, మామిడి నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారంజిల్లా కలెక ్టరేట్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. మాజీస్పీకర్ జయంతి వేడుకలను అధికారి కంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరీ స్కూల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం

**- స్కూల్ కరస్పాండెంట్ గాస్పెర్**




**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 03(నినాదం న్యూస్):** భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలంటే విద్యార్థి దశ నుండే మంచి మెలుకువలు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని స్కూల్ కరస్పాండెంట్ గాస్పెర్ అన్నారు...మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాంటిస్సోరీ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు...ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే ఉన్నతమైన విద్యను నేర్చుకున్నప్పుడే భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవచ్చు అన్నారు...మంచి అంటే ఏమిటో చెడు అంటే ఏమిటో తెలిపేది పాఠశాల స్థాయిలోనే ఉంటుంది కావున విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు మంచిని కూడా నేర్చుకోవాలి అన్నారు..ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన తర్వాత కూడా చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలను మరిచిపోవద్దన్నారు.. పదవ తరగతి పరీక్షలో 10/10 జీపీ సాధించి పాఠశాలకు,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు...పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థుల డాన్సులు అందరిని అలరించాయి.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు హాజరు కావాలి**

**- కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు 3793 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారుల కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ నివేదిక లోపాలను సవరించాలి

### ఎస్సీ వర్గీకరణ నివేదిక లోపాలను సవరించాలి



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 03( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని చేయాలని ఎం ఎస్ పి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ సునీల్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఎస్సీలలో ఉండే 59 ఉప కులాలకు సామాజిక న్యాయం జరగలేదని తెలిపారు. మార్చి 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటన ఉంటుందని జిల్లా కేంద్రంలో డప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ సీనియర్ నాయకుడు చింతలపాటి చిన్న శ్రీరాములు, నియోజకవర్గ కోఆర్డినేటర్స్ ఎర్ర వీరస్వామి, నాయకులు విశాఖ ఆంజనేయులు ,బిక్షపతి, గోపి, వినోద్, విజయ్, ప్రసాద్, నవీన్, సతీష్ ,మహేష్, ఇతరులు పాల్గొన్నారు.

## యువత శక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకుల విధానాలు

**- ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్**




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** దేశ అభివృద్ధికి వెన్నెముకలాంటి యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఓంకార్ భవన్ లో ఏఐఎఫ్ డి వై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్కృతి లాంటి అనేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానోస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందన్నారు. దీంతో యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను సమావేశం ప్రకటించిందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ, యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు మంద రవి నీల రవీందర్ డి. మధుసూదన్ జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ల తనిఖీలు



**భూపాలపల్లి మార్చి 3, (నినాదం న్యూస్):** స్కానింగ్ కేంద్రాల నిర్వహణపై తనిఖీల స్పెషల్ డ్రైవ్ లో బాగంగా సోమవారం కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ కమిటీ మెంబర్స్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ లోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను, ఫారం ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను తనిఖీ నిర్వహించడం జరిగిందని, మిగిలిన సెంటర్‌లను మంగళవారం తనిఖీ చేస్తామని తెలిపారు. నిర్దేశించిన ఫార్మేట్ లో డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తహసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

**- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్‌పాషా**



**ములుగుప్రతినిధి, (నినాదం న్యూస్):** రైతులు పండించిన మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కాసిన్దేవ్పేట దేవీపట్నం ఆయా గ్రామాల్లో ఎండుమిర్చి కల్లాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 25 వేల ఎకరాలలో మిర్చి పంట సాగు అవుతుందన్నారు. మిర్చి పంట ఎకరానికి సాగు చేయడానికి సుమారు రెండు లక్షల పెట్టుబడి అవుతుందని, మిర్చి పంటకు అనేక తెగులు సోకి పెట్టుబడి రాక గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్ఖెడ్ ద్వారా మిర్చి పంటకు క్వింటాల్‌కు రూ. 25 వేలు మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ పరిశీలనలో రైతు నాయకులు తోట భాస్కర్, తోట నరసింహారావు. గొర్రెకుంట శ్రీకాంత్ కట్ల నరేష్. ప్రభాకర్ మహేందర్ మల్లేష్ మొండయ్య చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లెల్ల కుమారన్న వర్ధంతి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల్ల కుమారన్న 2వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ లు వర్ధంతి వేడుకల్లో పాల్గొని కుమారన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, యూత్ నాయకులతో పాటుఅనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు క్రీడాపోటీలు

**- జిల్లా సంక్షేమ అధికారి కే.శిరీష**




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినో త్సవంను పురస్కరించుకొని జిల్లాలోని మహిళా ఉద్యో గులకు క్రీడా పోటీలను నిర్వ హించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె.శిరీష తెలిపారు. ఈ నెల 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5, 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్, ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## మృతుని కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం



**నర్సంపేట, మార్చి 3(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్‌లోని నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి ఇటీవల మృతి చెందడం జరిగింది. మృతుడు స్వామి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయ గా నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్,బత్తిలి మహేష్,బేతి భరత్,స్వామి, రవి,దీక్షపతి,కళ్ళపెల్లి రాజేష్, అరుణ్, అరవిందు, రఘు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గాంధీ తాత చెట్టు చిత్రాన్ని ప్రదర్శించిన స్కూల్ యాజమాన్యాలు



**చెన్నూర్ ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్ ):** చెన్నూర్ పట్ట ణంలోని శ్రీనివాస సినిమా థియేటర్ లో గాంధీ తాత చె ట్టు చళన చిత్రాన్ని ప్రదర్శించారు..బడి పిల్లలలో దేశభక్తి ని చాటెందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా చిత్ర ప్రదర్శనను వీక్షించడానికి మండలం లోని పలు పాఠశాలల నుంచి విద్యార్థులు తరలి రావడంతో సినిమా థియేటర్ సందడిగా మారింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యంగా ఉండేలా థియేటర్ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు..
# పునరావృతం కావొద్దు

- ఆయా విభాగాల అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి03 (నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 100 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వలన అభ్యర్థులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని జిల్లా అధికారులు గమనించి, దరఖాస్తులు పునరావృత్తం కాకుండా వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి ఆయన విడుదల చేసారు.

# కేపీ విశాల్ గౌడ్‌కు ఘన సన్మానం






**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్)** హైదరాబాద్ మహా నగరంలోని పలు ప్రాంతాలలో గత15 సంవత్సరాల నుండి పేద ప్రజలకు అందించిన సామాజిక విశిష్ట సేవలకు గుర్తింపుగా కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్ యునైటెడ్ కింగ్డమ్ లండన్ పట్టణంలో పురస్కారం అందుకున్నారు. గౌడ నేతకు అపూర్వ పురస్కారం పొందిన సందర్భంగా మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి వారు నాగపూర్ పట్టణంలో మహారాష్ట్రలోని 36 జిల్లాల నుంచి విచ్చేసిన సుమారు 2000 మంది గౌడ కులస్తుల సమక్షంలో కె.పి.విశాల్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉంటానన్నారు. ఎక్సలెన్సీ అవార్డు సొంతం చేసుకున్న నాటి నుండి తనపై సమాజసేవలో మరింత బాధ్యత పెరిగిందన్నారు.నిరుపేదలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు,కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచి పూర్తి సహాయ సహకారాలు అందించమన్నారు. నీటి ఎద్దడితో అలమటిస్తున్న పలు బస్తీలు, కాలనీలా ప్రజలకు నీటి నీటి సమస్య పరిష్కారం కోసం బోర్ లను వేయించి, నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిలివర్ ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నిరంజన్ గౌడ్, చీఫ్ సెక్రటర్ మల్లేశం గౌడ్, నాం లివార్ ట్రెజరర్ కృష్ణ గౌడ్, నాగపూర్ గౌడ సంఘ అధ్యక్షులు వినోద్ కోయడ్వార్, హెూల్ గిల్ వార్ అడిషనల్ సెక్రెటరీ కైలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి

- బీసీ శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, మార్చి 3 (నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని బీసీ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా అధికారులతో ప్రజా సమస్యలపై చర్చించారు. ఇంటి టాక్స్ ను వీలైనంత వసూలు చేయాలని ప్రజా సమస్యలపై స్పందించాలని అధికారులను ఆదేశించారు. సర్కిల్ కి సంబంధించి మౌలిక వసతులపై దృష్టి సారించాలని పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏఎంసి నరసింహారెడ్డి ఈ ఈ శ్రీకాంతి, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

- ప్రత్యేకపూజలు నిర్వహించిన కాటా శ్రీనివాస్ గౌడ్





**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 (నినాదం న్యూస్):** జిన్నారం మండలం జిన్నారం గ్రామంలోని శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం. గ్రామంలోని భక్తుల నమ్మకానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, రాజు గౌడ్, ప్రతాపరెడ్డి, నరేందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, సురేష్, రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ నిధులతో గ్రంథాలయం

## ప్రారంభించిన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి03,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం హబ్సిగూడ డివిజన్ పరిధి స్ట్రీట్ నంబర్ 8 గిరిజన బస్తి లో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. bసామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకొలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవలయాలతో సమానం అన్నారు. మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను ఆధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ , వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీఎన్ రెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..





- అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,మార్చి03,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధి వి ఎన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పడింది. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యవర్గం అధ్యక్షుడు సిహెచ్ వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, కనకరాజ్ గౌడ్, కోశాధికారి డి. రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, జాయింట్ సెక్రటరీస్ హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్, బుచ్చిరెడ్డి, రవీందర్ గౌడ్, ఆర్గనైసింగ్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బాలరెడ్డి, నగేష్,రాజశేఖర్ రెడ్డి, తిరుపతయ్య గుప్తా,సూర్య భగవాన్, లక్మన చారి,లక్ష్మణ్ సింగ్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 31 వరకు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ రుసుము చెల్లింపు



- కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మార్చి 3 (నినాదం న్యూస్):** ఎల్.అర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఎల్.అర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ లేఔట్‌లోని ఫ్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల స్థాయి మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు అక్రమ లేఅవుట్లుచేసిన లేఅవుట్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ఫ్లాట్ దారున్ని ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట ఆడియో రికార్డింగ్ చేసే స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ అప్లై చేసిన లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ రుసుము మార్చి 31,2025 సంవత్సరం లోపు రుసుం చెల్లించినట్లయితే 25 శాతం తగ్గింపు ఉంటుందని లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున చదివి వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులు లే అవుట్లకు సంబంధించి మండల స్థాయిలో రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ వారు ఎప్పటికప్పుడు పరిశీలించి దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.


# విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ



**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 నినాదం న్యూస్):** క్షత్రియ యూత్ ఫెడరేషన్ – హైదరాబాద్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరు మీద ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి చదువుతున్న 3500 విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిది లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్షత్రియ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమీన్‌పూర్ మాజీ మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ సదువు మల్లేష్, ప్రిన్సిపల్, మైపాల్ రెడ్డి,పాటశాల సిబంది, క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ రాజు, చైతన్య వర్మ, జంపన ప్రశాంత వర్మ, రవితేజ వర్మ, కిరణ్ వర్మ, కృష్ణంరాజు, వత్సవాయి రామ రాజు, చిలువురి సతీష్ రాజు , పవన్ రాజు, నడింపల్లి కృష్ణంరాజు, పెద్దరాజు వర్మ, త్రినాధ్ వర్మ, శ్రీనివాస్ రాజు, రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేతల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు..







- పట్టించుకోని అధికారులు.?

**జిన్నారం/ పటాన్‌చెరు, మార్చి 3 (నినాదం న్యూస్):** పటాన్చెరు ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. బాధ్యత కలిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలకు వంత పాడుతున్నారు. దీంతో నిర్మాణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఇంద్రేశంలో కోట్లల్లో భూముల ధరలున్నాయి. ఇక్కడ ఏ నిర్మాణం చేపట్టినా లక్షల నుండి కోట్లకు పలుకుతాయి. ఈ క్రమంలో స్థానికంగా అక్రమ నిర్మాణాల సంఖ్య రోజురోజుకు పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. పటాన్చెరు ఇంద్రేశం పరిధిలోని పిఎన్ఆర్ కాలనీ, ఆర్.కె.నగర్, నవ్య సమీపంలోని అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు పదుల సంఖ్యలో అక్రమంగా నిర్మించారు. ఈ విషయం తెలిసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం వహిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ నిర్మాణాలను నిలువరించేందుకు ప్రయత్నించే అధికారులను ఒత్తిడి చేసి అడ్డుకోకుండా చూస్తున్నట్లు సమాచారం. ఇష్టానుసారంగా నిర్మించిన ఈ అక్రమ నిర్మాణాలను తొలగించకుండా ఎందుకు అధికారులు ఉపేక్షిస్తున్నారంటూ స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలతో స్థానికంగా అధికారులు కాకుండా మరికొన్ని చోట్ల ఇలాంటి నిర్మాణాలు చేపట్టే అవకాశం లేకపోలేదు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు. ఇక ప్రజా ప్రతినిధులు మాత్రం ఈ నిర్మాణాలకు పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలుస్తున్నది. నిర్మాణదారులను అడ్డుకొని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వేతనాల కోతపై ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్) :** టీవీఏసీ జేఏసీ తలపెట్టిన చలో విద్యుత్ సౌదా కార్యక్ర మానికి హాజరైన విద్యుత్ కార్మికుల వేతనాల నుంచి రూ.13 వేలు కోత విధించడంపై నిజామాబాద్ విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీంధర్ ను నాయకులు కలిశారు. మార్చి 20 నుంచి 28 వరకు తొమ్మిది రోజుల పాటు జరిగిన చలో విద్యుత్ సౌదా కార్యక్రమంలో పాల్గొన్న కార్మికుల వేతనంలో కోతలు విధించడం వల్ల వారు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరి సింగిరెడ్డి చంద్రారెడ్డి ఎస్ ఈతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. దానిపై సానుకూలంగా స్పందించిన ఎస్ఈ రవీంధర్ ఎన్ వోసీ అప్లయ్ చేయాలని డిఈలతో మాట్లాడి వేతనాలు సవరించి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనకరాజు ,కరుణాకర్ , టీవీ ఏసి జెఏసి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ బట్టు గంగాధర్, వర్కింగ్ చైర్మన్ నరేష్ ,వైస్ చైర్మన్ తామస్,నిజామాబాద్ డివిజన్ చైర్మన్ రతన్ సింగ్,డిచ్పల్లి డివిజన్ చైర్మన్ రవీందర్,రాజేష్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి..
# కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను నియోజవర్గం చెందిన పార్టీ నేతలు, ప్రజలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూలో చేరికలు



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నినాదం న్యూస్ )** కుత్బుల్లాపూర్ మండలం వివిధ బస్తీలలోని సెంట్రింగ్ కార్మికులు సిఐటియు షాపూర్‌నగర్ కార్యాలయంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూ లో చేరారు.ఈ కార్యక్రమంలో కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు సిఐటియు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో సంఘంలో చేరడం జరిగిందన్నారు. సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారుల నుంచి, బిల్డర్స్ నుంచి గాని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సిఐటియు సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటుందని, వాళ్ళ సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఇప్పటికే, భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల విషయంలో పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు పేరుకే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో నే అధికారులు చేతులు దులిపేసుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాంత్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు..
# సహకరించాలి

- మహాదేవ్‌పూర్ ఎస్ఐ పవన్‌కుమార్



**మహాదేవపూర్, మార్చి 3 (నినాదం న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని మహాదేవ్‌పూర్ ఎస్ఐ కే.పవన్‌కుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో కార్డెన్ సేర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలను పరిశీలించి నెంబర్ ప్లేటు లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో సమావేశమై ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలు నడుపడంతో నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహాదేవపూర్ కాటారం మండలాల పరిధి అడవులలో పెద్దపులి సంచరిస్తుందని ఫారెస్ట్ అధికారులు గుర్తించారని, గ్రామస్తులు అడవుల్లోకి వెళ్ళవద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

**గుడుంబా పట్టివేత..**

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో నిషేధిత గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన కాపుల శ్రీశైలం అనే వ్యక్తి ఇంట్లో నిషేధిత గుడుంబా అక్రమంగా విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు మహాదేవ్‌పూర్ ఎస్ఐ సిబ్బందితో కలిసి సదరు వ్యక్తి ఇంట్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో పది లీటర్ల నిషేధిత గుడుంబా లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు.ఈ మేరకు గుడుంబాను స్వాధీనం చేసుకుని సదరువ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు,హెచ్‌సీ పున్నం, కానిస్టేబుల్స్ చంద్రమోహన్, తిరుపతి, తెలంగాణ స్పెషల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ నివేదిక లోపాలను సవరించాలి



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 03( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని చేయాలని ఎం ఎస్ పి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ సునీల్ మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రావ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఎస్సీలలో ఉండే 59 ఉప కులాలకు సామాజిక న్యాయం జరగలేదని తెలిపారు. మార్చి 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటన ఉంటుందని జిల్లా కేంద్రంలో డప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ సీనియర్ నాయకుడు చింతలపాటి చిన్న శ్రీరాములు, నియోజకవర్గ కోఆర్డినేటర్స్ ఎర్ర వీరస్వామి, నాయకులు విశాఖ ఆంజనేయులు ,బిక్షపతి, గోపి, వినోద్, విజయ్, ప్రసాద్, నవీన్, సతీష్ ,మహేష్, ఇతరులు పాల్గొన్నారు.

## రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి

### -మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు



**కరీంనగర్, మర్చి 3 (నినాదం న్యూస్ ):** కరీంనగర్ పట్టణం కోతిరాం పూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తు న్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, . ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదే నంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని , ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, . పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

## నిజాయితీని చాటుకున్న పంచాయతీ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్



**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్):** పోగొట్టుకున్న 50 వేల రూపాయల నగదును, బాధితుడిని కనిపెట్టి అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ (శాంతి భద్రతలు) గారి చేతుల మీదుగా అప్పగించిన రామడుగు పోలీసులు. నిజాయితీని చాటుకున్న రామడుగు మండలం గుండి గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎస్ శ్రీనివాస్.కరీంనగర్ రామడుగు మండలం గుండి గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ఎస్ శ్రీనివాస్ సోమవారంనాడు విధులకు హాజరయ్యేందుకు కరీంనగర్ నుండి రామడుగు మండలానికి చెందిన గుండి గ్రామానికి వెళ్తుండగా రామడుగు గ్రామ శివారులోని కొత్తగా నిర్మించిన బ్రిడ్జి వద్ద యాభై వేల రూపాయల నగదు దొరికింది. ఈ విషయాన్నీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి తెలిపాడు. విషయాన్నీఫోన్ ద్వారా పోలీసులకు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే గారు, బాధితులను కనిపెట్టి ఈ డబ్బును వారికి అందజేయవల్సిందిగా కోరారు. విషయాన్నీ తెలుసుకుని వెంటనే స్పందించిన పోలీసులు బాధితుడిని కనిపెట్టారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన గంగు ఎల్లయ్య (55) గా గుర్తించారు. బాధితుడు గంగు ఎల్లయ్య తమ గ్రామంలో నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయానికి గాను విగ్రహాల కొనుగోలుకై రామడుగు కు వస్తుండగా మార్గమధ్యలో డబ్బును పోగొట్టుకున్నాడని బాధితుడు పోలీసులకు తెలిపాడు. ఈ డబ్బును పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ నుండి తీసుకుని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ. లక్ష్మీనారాయణ శాంతి భద్రతలు చేతుల మీదుగా బాధితుడు గంగు ఎల్లయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, రామడుగు ఎస్సై శేఖర్ ఇతర గ్రామస్థులు వున్నారు.

## ఘనంగా సీనియర్ సిటిజన్ పెండ్యాల కేశవరెడ్డి జన్మదిన వేడుకలు

### -ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్ ):** పెండ్యాల కేశవరెడ్డి సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కరీంనగర్, తెలంగాణ పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు రిటైర్డ్ ఉద్యోగులు డే కేర్ సెంటర్ సభ్యులు రెడ్ క్రాస్ సభ్యులు టిఎన్జీవోల ఆధ్వర్యంలో 71 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి పెన్షన్ల సంఘం అధ్యక్షులు మోసం అంజయ్య అధ్యక్షుడు వహించగా ముఖ్య అతిథులుగా ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి హాజరై నారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అదేవిధంగా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మీరు ఉద్యోగులుగా రిటైర్ అయినప్పటికీ ఉద్యోగుల హృదయాలనుంచి రిటైర్ కాలేదని మీరు మానసికంగా బలవంతులని వారిని కొనియాడారు కేశవ రెడ్డి అన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేస్తారన్నారు ఇల దాసరి లింగయ్య నరేందర్ నాగుల రాజారాం పుప్పాల రాజేశం రాజ చందర్ చింతల సత్యనారాయణ కోశాధికారి డే కేర్ సెంటర్ సత్యనారాయణ సర్దార్ హర్మేందర్ సింగ్ కోట రామస్వామి రాజేశ్వరరావు లక్ష్మీనారాయణ రామకృష్ణారెడ్డి లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటికొరత లేకుండా చర్యలు తీసుకోండి : ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):** రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో, మండలాల్లో,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.గ్రామాల్లో బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని,వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు.

## వెంకటేష్ నేత బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, మర్చి 3(నినాదం న్యూస్ ):** రాష్ట్ర మంత్రి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ సభ్యులు దామోదర రాజనర్సింహ గత కొన్ని రోజుల క్రితం షమీం అక్తర్ కమిటీ రిపోర్ట్ విషయంలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను తప్పుబడుతూ మాజీ ఎంపీ వెంకటేష్ నేత చేసిన వాక్యాలపై మండిపడుతూ ఖబర్దార్ వెంకటేశం నేత అని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.సోమవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక మంత్రిని పట్టుకొని ఈ విషయంలో మాట్లాడడానికి నీవు ఎవరు అని ప్రశ్నిస్తూ బట్టలు ఊడదీసి కొట్ట ఉరికిస్తామని అనడం ఆయన అవివేకానికి, రాజకీయ అపరి పక్వత్వానికి నిదర్శనం అన్నారు.గత నెల రోజుల నుంచి ఈ వెంకటేష్ నేత మాల కులం మీద, ఇతర నాయకుల మీద ,కాంగ్రెస్ పార్టీ మీద ఇష్టం వచ్చిన రీతిలో అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతూ ఒక రాజకీయ బ్రోకరుగా ,జోకర్ గా వ్యవహరిస్తు న్నాడని ఆయన అన్నారు. అతను కరీంనగర్ లో ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసినప్పుడు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి డబ్బు సంపాదించి ఆ డబ్బుతో 2018 లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ తీసుకొని చెన్నూరు నుంచి పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. వెంటనే మూడు నెలల తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద పెద్దపల్లి పార్లమెంటులో పోటీ చేసి ఎంపీగా గెలుపొందినారని తెలిపారు.2023 లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో వెంటనే ఆయన మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ ఇవ్వకుంటే బిజెపిలో చేరి ఒక పెయిడ్ వర్కర్ గా మాట్లాడుతున్నాడని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంత్రి దామోదర రాజనర్సింహ పై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కొరివి వేణుగోపాల్ డిమాండ్ చేశారు.లేకపోతే తెలంగాణ ప్రజలు నిన్ను క్షమించరన్నారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో రాజకీయ పార్టీలు, దీన్ని ఒక రాజకీయ క్రీడగా మార్చి యావత్ ఎస్సి సమాజాన్ని మొత్తం ఒక బలి పశువులను చేసేటువంటి చర్యను చైతన్యవంతమైన తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. వెంకటేష్ నేత లాంటి రాజకీయ బ్రోకర్ కు తెలంగాణ సమాజం తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ మీడియా సమావేశంలో రొడ్డ శ్రీనివాస్, బోయినపల్లి చంద్రయ్య, తాళ్ల వెంకటేష్, చిగిరి శ్రీధర్, నల్లల శ్రీనివాస్, బాపురెడ్డి , రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలి



**జమ్మికుంట మార్చి 3 (నినాదం న్యూస్):** ఆదివాసి తెగలను గుర్తించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లోని ఆ సంఘం కార్యాలయంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ, అత్యధికంగా జనాభా కలిగి ఉన్న లంబాడీలను కోయ, గోండులను పరిగినలో తీసుకొని ఎస్టీ వర్గీకరణ జరుగితే ఆదివాసి ఎరుకలకు అన్యాయం జరుగుతుందని రాజు పేర్కొన్నారు. విద్యాపరంగా ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందని ఆదివాసి ఎరుకలకు తీవ్రమైన నష్టము జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలకు అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు 10 సంవత్సరాలు కొనసాగాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నదన్నారు. అదే రాజ్యాంగంలో 10 సంవత్సరాలు లోపు అభివృద్ధి చెందని తెగలను గుర్తించి మళ్లీ పది సంవత్సరాలు రిజర్వేషన్ పొడిగించి వారి అభివృద్ధికి తోడ్పడాలని రాజ్యాంగం చెబుతుందని రాజు గుర్తు చేశారు. రాజ్యాంగ ఫలాలు అధికంగా అనుభవిస్తూ..అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న లంబాడీలను, కోయ, గోండు తెగలను ఎస్టీ తెగలతో కలిపి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేస్తే ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేని ఎరుకల, తోటి, చెంచు, నక్కల, కమ్మర తెగలు నష్టపోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం సుప్రీంకోర్టు సూచించిన సామాజిక ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందని ఆదివాసి తెగలను గుర్తించి మరియు అన్ని విధాలుగా ఆలోచించి ఎస్టిలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజు డిమాండ్ చేశారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయాలి



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో రాయాలని టిఆర్ఎస్ నేత ఆకినపల్లి శిరీష అన్నారు. సోమవారం విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ యాడ్స్ సర్టిఫికెట్స్ భద్ర పరచుకునే కవర్ల ని ఆమె అందించారు.జమ్మికుంట, ఇల్లంతకుంట లోని కస్తూరిబా గాంధీ మోడల్ కళాశాలలో ఈనెల 5వ తారీకు నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకి పిల్లలందరూ శ్రద్ధగా చదివి మంచిగా రాయాలని విద్య యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రుల కష్టాన్ని పిల్లలకి వివరిస్తూ మనమందరం గొప్పగా బ్రతకాలంటే రేపు మనం అనుకున్న లక్ష్యాలని చేరుకోవాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని చెప్పి, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకి ఎగ్జామ్ ప్యాడ్స్ సర్టిఫికెట్స్ కవర్స్ ని పంపిణీ చేసి వారిలో మనోధైర్యాన్ని నింపారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి




**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం లో గల వాగు నుంచి తరలుతున్న అక్రమ ఇసుక రవాణాపై అధికారులు ఉక్కు పాదం మోపాలని మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ, మానేరు పరివాహక ప్రాంతాలైన వావిలాల, తనుగుల, గంద్రపల్లి విలాసాగర్ గ్రామాల నుండి ప్రతినిత్యం వందలాది ట్రిప్పు ల ఇసుకను అక్రమంగా రవాణా చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అక్రమ రవాణాను అడ్డుకోవాలని రైతులు తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లు చైర్పర్సన్ పుల్లూరి స్వప్న తెలిపారు. జమ్మికుంట పట్టణంలో యదేచ్చగా ఇసుక రవాణా జరుగుతున్న పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొని వెళ్లి అక్రమ రవాణా కు చెక్ పెడతామని ఆమె అన్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా పట్టించుకునే వారి లేరని ఆమె తెలిపారు. అనుమతులు లేకుండా మానేరు ను తోడేస్తున్నారని వెంటనే ఇసుక అక్రమ రవాణాను ఆపాలని వారు తెలిపారు.

## త్వరలోనే నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులు

### -శిఖండి రాజకీయాలు మానుకోవాలి

### -మీడియా సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** వనపర్తి నియోజకవర్గంలో 14 నెలల్లో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని, త్వరలోనే మరో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.ఈనెల 2న వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు, కళాకారులకు, మహిళలకు, యువకులకు, బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఉత్తమ సేవలందించిన మాజీ శాసనసభ్యులు గుమ్మడం జయరాములు యాదవ్, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య లకు సముచిత స్థానం కల్పించేందుకు వారి పేర్లను ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రిలకు పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వ అనుమతులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో కొందరు నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని,వారు నేరుగా ఏం చేయలేక ఇతరులను బలిచేస్తూ తెరచాటుగా రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.గతంలో రాష్ట్రంలోనే నెంబర్ 4 అని చెప్పుకునే నాయకులను వనపర్తి నియోజకవర్గ ప్రజలు నేలకేసి కొట్టారని అయినా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు.గతంలో ఐటి టవర్ నిర్మాణానికి మంజూరీలు తీసుకొచ్చామని ప్రగల్భాల్ పలికిన నాయ కులు అందుకు సంబంధించిన జీవోలను తీసుకురావడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు.ఔటర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి తామేదో శ్రమించి అనుమతులు తీసుకొచ్చామని చెప్పే నాయకులు అటవీ శాఖ అనుమతులు లేకుండానే రింగ్రోడ్డు ఎలా పూర్తవుతుందన్న ఆలోచన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేవలం పేపర్ల మీద అభివృద్ధి చూపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని ఆయన చెప్పారు.నేడు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త జీవోలతోనే పనులు ప్రారంభించామని, పాత జీవోలపై పనులు ప్రారంభించేంత క్యారెక్టర్ మాకు లేదన్నారు. కేవలం 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వనపర్తి నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించారని, కేవలం స్వార్థ రాజకీయాల కోసం, స్వలబ్ధికోసం పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి పై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు.గతంలో చేపట్టిన పనులకు జీవోలు తెచ్చారని చెప్పే నాయకులు ఒక విషయం మర్చిపోయారని, వారి హయాంలో చేపట్టిన గత పనులైనటువరి కల్వకుర్తి ఎత్తిపోతలకు బొక్కలు కొట్టి తామే సాధించామని చెప్పడం సిగ్గుచేటు కాదా.. అని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.కొందరు నాయకులు కడుపులో కత్తెర్లు పెట్టుకుని నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారని అలాంటి రాజకీయాలు సరికావని ఇప్పటికైనా అభివృద్ధి పనులపై దృష్టి సారించి ముందుకెళ్తే నియోజకవర్గం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆయన హితువు పలికారు.గొల్లపల్లి కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే ప్రభుత్వ అనుమతులను తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఒక్కో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం రూ.20 లక్షలు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

### -విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**పెద్దపల్లి,మార్చి 03 (నినాదం న్యూస్):** ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ, విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు,విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు .

## పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించిన జైపూర్ ఎస్సై

### - అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాలి

### - నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జైపూర్ ఫిబ్రవరి 3 ( నినాదం న్యూస్ ):** జైపూర్ మండలంలోని హాస్టల్ లోని విద్యార్థులకు రాబోయే 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి రాబోయే పరీక్షలకు చక్కగా చదువుకొని మంచి ర్యాంక్ సాధించేలాగా అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు ముందుకు సాగాలని ముందుకు సాగడానికి పదవ తరగతి మంచి ప్లాట్ ఫామ్ దానిని దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో మంచి చదువులతో ముందుకు సాగాలని విద్యార్థులకు అవగాహన కల్పించిన జైపూర్ ఎస్సై

## జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**సూర్యాపేట ప్రతినిధి మార్చి 03( నినాదం న్యూస్):** మార్చి 5 నుండి 25 వరకు జరగనున్న వార్షిక పరీక్షలకు జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో 13, కోదాడ 8 నడిగూడెం 2 హుజూర్ నగర్ 2 ,మట్టంపల్లి 1, నేరేడుచర్ల 1 తిరుమలగిరి 2 తుంగతుర్తి లో 2 ఆత్మకూరు ఎస్ మండలంలో 1 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు . ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## స్కానింగ్ సెంటర్ల తనిఖీలు



**భూపాలపల్లి మార్చి 3, (నినాదం న్యూస్):** స్కానింగ్ కేంద్రాల నిర్వహణపై తనిఖీల స్పెషల్ డ్రైవ్ లో బాగంగా సోమవారం కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ కమిటీ మెంబర్స్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ లోని స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను, ఫారం ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు, స్కానింగ్ కోసం వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను తనిఖీ నిర్వహించడం జరిగిందని, మిగిలిన సెంటర్లను మంగళవారం తనిఖీ చేస్తామని తెలిపారు. నిర్దేశించిన ఫార్మేట్ లో డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తహసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం.. ఆధ్యాత్మికం..!

- నమాజ్‌తో భక్తిభావం
- మానసిక ప్రశాంతత
- ప్రతి ప్రక్రియలో వ్యాయామ గుణాలు
- రంజాన్ నమాజ్‌కు ప్రాధాన్యం

**ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఆచరించే నమాజ్‌లో ఆధ్యాత్మికతో పాటు ఆరోగ్య పరిరక్షణ లక్షణాలు అధికంగా ఉంటాయి. రంజాన్ మాసంలో కఠోర ఉపవాసాలు ఉంటారు. ఆకలి దప్పికలను త్యజించటమే కాకుండా ఎక్కువ పర్యాయాలు నమాజ్ లను చేస్తారు. దీనివలన అల్లాను మెప్పించడం తప్పు, ఒప్పులను క్షమించమని వేడుకోవడమే కాకుండా సంవత్సరంలో 11 మాసాల పాటు ఇష్టానుసారంగా జీవించినందుకు పశ్చాత్తాపం కూడా చెందుతారు. దీంతో పాటు ఎక్కువ పర్యాయాలు నమాజ్ చదవడం వలన వ్యాయామం కూడా పెరిగి ఆరోగ్యపరంగా ఎన్నో మార్పులు జరుగుతాయని ముస్లిం పెద్దలు వెల్లడిస్తున్నారు.**



**జయశంకర్, భూపాలపల్లి బ్యూరో (నినాదం):** నమాజ్ లోని ప్రతి క్రియలో వ్యాయామ గుణాలు అధికంగా ఉండి సంపూర్ణ ఆరోగ్యం మారేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మత గురువులు అంటున్నారు. చాలా మంది తెల్లవారు జామున నిద్ర లేచి వ్యాయామం చేసిన మాదిరిగానే ముస్లింలు కూడా వేకువజాము నుంచి నమాజ్ ప్రక్రియను ప్రారంభిస్తారు. నమాజ్ లో తక్బీర్, ఖియాం, సజ్దా, రుకూ, జల్సా, సలాం వంటి ప్రక్రియలను వివిధ భంగిమలలో ఉండి ఆచరిస్తారు. దీంతో మనిషిలోని అన్ని అవయవాలకు వ్యాయామం జరగడంతో పాటు రక్తప్రసరణ సాఫీగా సాగుతుంది. రంజాన్ మాసం కావడంతో ముస్లీంలు నమాజ్ ఉపవాసాల్లో ఉన్నారు. హాఫీజ్ లు వెల్లడిస్తున్న మాదిరిగా ఆరోగ్య సూత్రాలు ఇలా ఉంటాయి.

**తక్బీర్..!** ముస్లిం నమాజ్ చేయడానికి సంకల్పం చేసి ( నియ్యత్) రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి కిందకు దించి నాబి పైన రెండు చేతులను( కుడిచేతి మణికట్టు పైన ఎడమ చేతిని పట్టుకోవాలి) కట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల చేతుల్లో అరచేతుల్లో వేళల్లో బలం పెరగడమే కాకుండా దేవుని ముందు తల దించి భక్తిభావంతో నిల్చున్నానని, దేవుడు తన ప్రక్రియలను గమనిస్తున్నాడని భావిస్తారు. రెండు చేతులు చెవుల వరకు పైకెత్తి అల్లాహు అక్బర్ అని చెబుతూ తక్బీర్ చెబుతూ చేతి బొటన, చిటికెన వేళ్లతో ఎడమ చేతి మణికట్టు నాబిపై ఉంచుకోవాలి. ఈ ప్రక్రియ మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. నిష్కల్మష చిత్తంతో మనసును దైవంపై లగ్నం చేసి ఆరాధించే అవకాశం లభిస్తుంది. మనసు ప్రశాంతంగా ఉంటే మనసులోని రోగాలు దరిదాపుల్లో లేకుండా ఆమడ దూరంలో ఉంటాయి.



**ఖియాం (నాప్కే నీచే హత్ బాంధ్నా)..!**



రెండు చేతులను బొడ్డు మీదకి వచ్చేటట్టు కట్టుకోవాలి. దీనినే ఖియాం అంటారు. ఇది నమాజులో విధిగా ఆచరించే భంగిమ. మానసిక ప్రశాంతత చేకూరడంతో పాటు ఏకాగ్రత వస్తుంది. నిటారుగా నిలబడడం వలన శరీర భాగాల్లో రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది.



**సజ్దా..!**

పాదాలు, అరచేతులు, మోకాళ్లు, ముక్కు, నుదురు వీటిని నేలను తాకేలా ఉంచి దైవానికి సాష్టాంగ ప్రమాణం చేయాలి. ఈ ప్రక్రియ ద్వారా శరీరాంగాలన్నింటికి మంచి వ్యాయామం లభిస్తుంది. ప్రధానంగా ఛాతికి భుజాలకు మంచి వ్యాయామం.

**రుకూ..!**

రెండు చేతులు మోకాళ్ళ పై ఉంచి నడుమును సమాంతరంగా ఉంచాలి. చూపులు రెండు కాళ్ల బొటన వేళ్ల మధ్య కేంద్రీకరించాలి. ఈ ప్రక్రియ ఊదర భాగానికి వెన్నుముకకు ఉత్తమ వ్యాయామాన్ని ఇస్తుంది.





**జల్సా..!**

సజ్దా చేసిన అనంతరం రెండు కాళ్లను మడిచి మోకాళ్ళ పై చేతులు ఉంచి కూర్చుంటారు. ఈ ప్రక్రియ వజ్రాసనాన్ని పోలి ఉంటుంది. శరీరంలో 72వేల నాడులపై ఇది ప్రభావం చూపుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగు పరచడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది.

**సలాం..!**



నమాజ్ పూర్తయ్యే సమయంలో తలను ఒక సారి కుడి వైపు తిప్పి అస్సలాము 'అలైకుమ్ వరహ్మతల్లామ్' అని మరోసారి ఎడమ వైపు తిప్పి అస్సలాము 'అలైకుమ్ వరహ్మతల్లామ్' అని చెప్పి నమాజ్ను ముగిస్తారు. దీనివల్ల గొంతుకు, మెడకు మంచి వ్యాయామాన్ని ఇస్తుంది. మెదడు ఉత్తేజంతో కంటి చూపు బలపడుతుంది.



## నమాజ్‌తో జీవన విధానంలో మార్పు వస్తుంది..!

**- ఎండీ నజీర్ ఖాన్ మైనార్టీ నాయకుడు**
**మహాముత్తారం జయశంకర్ భూపాలపల్లి**



నమాజ్‌ను క్రమం తప్పకుండా చేయడం వల్ల వ్యక్తి యొక్క జీవన విధానంలో మార్పు వస్తుంది. పరివర్తన వస్తుంది. ప్రతి మనిషి జీవితంలో తెలిసో తెలియకో తప్పులు చేస్తారు. ఆ తప్పులు మరోసారి చేయకుండా చూసేందుకు నమాజ్ ఉత్తమ మార్గం. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరిలో దైవ చింతన బాగా ఉంటుంది. నామాజ్ ఎక్కువ సార్లు ఆచరించడంతో పాటు ఖురాన్ పఠనం చేస్తారు. దీంతో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత చింతన పెరగడంతో పాటు శరీరానికి వ్యాయామం జరగడం వల్ల ఆరోగ్యం పెరుగుతుంది. అంతే కాకుండా శరీర బరువు తగ్గి మనిషి ఆలోచనల్లో మార్పు వస్తుంది.

నినాదం మార్కెట్

NINADAM
MARKET

# దేశ వృద్ధిలో కీలకంగా మారిన ప్రైవేట్ రంగం

**- జీడీపీలో భారీగా పెరిగిన వాటా!**



దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. అందుకు కారణం ఏమంటే.. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు. దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు. 2024-25 మూడవ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) జీడీపీ వృద్ధి 6.2 శాతానికి పెరిగింది. ఇది రెండవ త్రైమాసికంలో సవరించిన 5.6 శాతం నుంచి పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.5 శాతంగా అంచనా. అయితే 2023-24 ఆర్థిక వృద్ధి రేటును 12 ఏళ్ల గరిష్ట స్థాయి అయిన 8.2 శాతానికి సవరించారు. మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-జనవరి) మొదటి 10 నెలలకు ద్రవ్య లోటు రూ. 11.70 లక్షల కోట్లుగా ఉంది. ఇది వార్షిక లక్ష్యంలో 74.5 శాతంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూల సంకేతాలను చూపడంలో ప్రైవేట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది. దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది.

# ఈ స్టాక్స్ కొంటే లాభాల పంటే

**- ఏసీ కంపెనీల వాటాలకు పెరుగుతున్న ఆదరణ**



జీవితంలో ముందుకు సాగడానికి, భవిష్యత్తు సక్రమంగా ఉండటానికి ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రణాళికలు చాలా అవసరం. సంపాదిస్తున్న ఆదాయాన్ని ప్రణాళికా బద్ధంగా ఖర్చుచేసుకోవడంతో పాటు పాటు మిగిలిన ఆదాయాన్ని వివిధ మార్గాల్లో పెట్టుబడి పెట్టాలి. అప్పుడే మీరు అనుకున్న ఆర్థిక లక్ష్యాలను చేరుకోగలుగుతారు. ఆధునిక కాలంలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. దీర్ఘకాలంలో అత్యధిక సంపదను పొగుచేసుకునే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతున్నారు. అనుభవం ఉంటే స్టాక్స్ లో సొంతంగా పెట్టుబడులు పెట్టవచ్చు, లేకపోతే మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రస్తుతం దేశంలో ఎయిర్ కండిషనర్ మార్కెట్ జోరుగా విస్తరిస్తోంది. వచ్చే ఐదేళ్లలో 17 శాతం సీఏజీఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి సాధించనుంది. ఈ నేపథ్యంలో ఈ కింద తెలిపిన స్టాక్ లలో పెట్టుబడి పెట్టడం మంచి దని నిపుణులు సూచిస్తున్నారు. దేశంలో ఎయిర్ కండీషనర్ల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. మధ్యతరగతి ప్రజలతో పాటు సామాన్యులు కూడా వీటిని వినియోగిసున్నారు. మారుతున్న కాలం, పెరుగుతున్న జీవన విధానం, పట్టణ జీవితం తదితర అనేక కారణాలు దీని వెనుక ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2026 నుంచి 2030 మధ్య ఏసీ మార్కెట్ పరిమాణం 28 మిలియన్ల యూనిట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ ఏసీ కంపెనీల స్టాక్ ప్రగతి వివరాలు ఇలా ఉన్నాయి.

**అంబర్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్**

అంబర్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ మార్కెట్ క్యాప్ రూ.19,032.6 కోట్లుగా ఉంది. ఇటీవల ఈ స్టాక్ విలువ 0.3 శాతం పెరిగి రూ.5960కు చేరుకుంది. 2025 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం దాదాపు 65.8 శాతం పెరిగి రూ.2133.3 కోట్లకు చేరింది. నికరలాభం విషయానికి వస్తే 2024లో రూ.0.5 కోట్ల నుంచి 25 నాటికి రూ.36 కోట్లకు పెరిగింది. రూమ్ ఎయిర్ కండీషనర్ల పరిశ్రమ (ఆర్ఏసీ)లో అంబర్ కంపెనీకి మంచి వాటా ఉంది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే సబ్ సిస్టమ్, మొబిలిటీ, సేవలు, తయారీ వ్యాపారంలో కొనసాగుతోంది.

**బ్లూస్టార్ లిమిటెడ్**

బ్లూస్టార్ లిమిటెడ్ కంపెనీ స్టాక్ విలువ ఇటీవల దాదాపు 12 శాతం పెరిగి రూ.1950కి చేరుకుంది. దీని మార్కెట్ క్యాప్ విలువ రూ.39,392.7 కోట్లు. 2052 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం దాదాపు 25.3 శాతం పెరిగి రూ.2807 కోట్లకు చేరింది. నికర లాభం 32 శాతం పెరిగి రూ.132 కోట్లుగా నమోదైంది. ఎయిర్ కండీషనింగ్, వాణిజ్య శీతలీకరణ, నీరు, గాలి శుద్ధీకరణ, ఇంజినీరింగ్, ఆరోగ్యం తదితర విభాగాల్లో ఈ కంపెనీ సేవలు అందిస్తోంది.

**వోల్టాస్ లిమిటెడ్**

వోల్టాస్ లిమిడెట్ కంపెనీ స్టాక్ విలువ ఇటీవల రెండు శాతం పెరిగి రూ.1334.65కు చేరుకుంది. ఈ కంపెనీ ఆదాయం ఎఫ్ వై 25 మూడో త్రైమాసికంలో 18 శాతం పెరిగి రూ.3105కి చేరింది. అలాగే నికర లాభం రూ.131 కోట్లకు పెరిగింది. 2024 డిసెంబర్ నాటిని స్ప్లిట్, విండో ఎయిర్ కండీషనర్ల విభాగాల్లో మార్కెట్ లీడర్ గా కొనసాగుతోంది. దాదాపు 20.5 శాతం ఎగ్జిట్ మార్కెట్ వాటాను నమోదు చేసింది. నంబర్ 2 బ్రాండ్ గా తన ప్రస్థానం కొనసాగిస్తోంది. టాటా గ్రూపులో భాగంగా ఉన్న వోల్టాస్ లిమిటెడ్ కంపెనీ మైనింగ్, నిర్మాణ పరికరాలు, ఎలక్ట్రో మెకానికల్ పరికరాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తి సేవల వ్యాపారంలోనూ కొనసాగుతోంది.

**కేఆర్ఎన్ హీట్ ఎక్స్ఛేంజర్, రిఫ్రిజిరేషన్ లిమిటెడ్**

కేఆర్ఎన్ హీట్ ఎక్స్ఛేంజర్, రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ కంపెనీ ఆదాయం 2025 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో 68.2 శాతం పెరిగి రూ.111 కోట్లకు చేరుకుంది. నికర లాభం దాదాపు 75 శాతం పెరిగి రూ.14 కోట్లుగా నమోదైంది. ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.5419.4 కోట్లు ఉంది. ఈ కంపెనీ స్టాక్ విలువ ఇటీవల రెండు శాతం పెరిగి రూ.932.35కి చేరుకుంది. అల్యూమినియం, కాపర్ ఫిన్స్, కాపర్ ట్యూబ్స్ హీట్ ఎక్స్ఛేంజర్లు, వాటర్ కాయిల్స్, కండెన్సర్లు, ఎవాపరేట్ కాయిల్స్ లను తయారు చేస్తుంది.

# అధిక డేటాతో పాటు ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు

**- ఈ జియో ప్లాన్స్ గురించి తెలుసుకోవాల్సిందే..!**

ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ల వినియోగం భారీగా పెరిగింది. ముఖ్యంగా అన్ని టెలికం కంపెనీలు తక్కువ ధరల్లో డేటాతో పాటు కాల్స్ చేసుకునేలా ప్రత్యేక ప్లాన్స్ ప్రకటించడంతో ఎక్కువ మంది స్మార్ట్ ఫోన్ వినియోగాన్ని ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా ఆ స్మార్ట్ ఫోన్స్‌లో ఇటీవల కాలంలో ఓటీటీ యాప్స్ చూసే వారి సంఖ్య కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లతో ప్రముఖ టెలికం కంపెనీ జియో కొన్ని రీచార్జ్ ప్లాన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రిలయన్స్ జియో భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీల్లో ఒకటిగా ఉంది. భారతదేశంలో జియో టెలికం కంపెనీ ఎంట్రీ తర్వాత డేటా చార్జీలు సాధారణ ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా టెలికం రంగ వృద్ధిని జియోకు ముందు, జియోకు తర్వాత అని చెప్పిన తప్పు లేదంటున్నారు నిపుణులు. దేశంలోని కోట్లాది మంది మొబైల్ వినియోగదారులు రిలయన్స్ జియో సిమ్‌లను వాడుతున్నారు. జియో తన వినియోగ దారులకు అనేక రకాల రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తూ ఉంది. అయితే వివిధ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కు యాక్సెస్‌ను ఇస్తూ కొన్ని ప్లాన్స్‌ను జియో అందబాటులోకి తీసుకొచ్చింది. ఓటీటీల్లో వివిధ సిరీస్‌లను ఎంజాయ్ చేసేలా ఆయా ప్లాన్స్‌కు అధిక డేటాను క్డూడా ఆఫర్ చేస్తుంది. ఈ నేపథ్యంలో జియో ఓటీటీ సబ్‌స్రిప్షన్స్‌తో పాటు అందించే రీచార్జి ప్లాన్స్ గురించి తెలుసుకుందాం.




**రూ. 449 ప్లాన్**

రిలయన్స్ జియో రూ. 449 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత కాలింగ్, డైలీ 100 ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. అలాగే ప్రతిరోజూ 3 జీబీ డేటాతో వస్తుంది. రోజువారీ డేటా పరిమితి ముగిసిన తర్వాత కూడా 64 కేబీ వేగంతో డేటాను ఉపయోగించవచ్చు. ఈ రీచార్జ్ ప్లాన్స్ వినియోగదారులు జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్ లకు కూడా ఉచిత యాక్సెస్ అందిస్తుంది. ఈ జియో ప్లాన్‌లో మీరు అపరిమిత 5జీ డేటాను కూడా పొందవచ్చు.

**జియో రూ.1199 ప్లాన్**

రిలయన్స్ జియో రూ.1199 ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ ప్లాన్ అన్ని నెట్‌వర్క్‌లలో మాట్లాడటానికి అపరిమిత కాలింగ్ సౌకర్యాలను అందిస్తుంది. అలాగే ఈ ప్లాన్ 252 జీబీ హై-స్పీడ్ 4జీ డేటాను అందిస్తుంది. అంటే ఈ ప్లాన్‌లో రోజుకు 3 జీబీ డేటా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లను అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఉచిత జాతీయ రోమింగ్ పొందవచ్చు. ఈ ప్లాన్‌లో జియో టీవీ, జియో క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్‌లు కూడా ఉచితంగా లభిస్తాయి.

**జియో 1799 ప్లాన్**

రిలయన్స్ జియో రూ. 1799 ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ జియో ప్లాన్ ప్రతిరోజూ 3 జీబీ రోజువారీ డేటాను ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో అపరిమిత 5జీను ఆశ్వాదించవచ్చు. అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఈ ప్లాన్ ద్వారా జియో సినిమా, జియోక్లౌడ్‌తో పాటు జియో టీవీలను ఉచితంగా యాక్సెస్ చేయవచ్చు. ముఖ్యంగా ఈ ప్లాన్2 ద్వారా కూడా ఉన్నాయి. అయితే ఈ ప్లాన్ ద్వారా నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పొందవచ్చు.

# నెరవేరనున్న మున్సిపల్ ప్రజల చిరకాల కోరిక

**-సమస్య పరిష్కరించాలని ఎంపీ ఈటలకు విన్నపం..**

**-స్పందించిన ఎంపీ ఈటెల స్థల పరిశీలించిన అధికారులు**





**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్):** దశాబ్దాల కాలంగా పరిష్కారానికి నోచుకోని జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, అసంపూర్తిగా నిలిచిపోయిన ఉప్పల్ ఆర్ వో బి, భావుపేట నూతన ఆర్ వో బి నిర్మాణానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవతో పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల రైల్వే అధికారులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలపై రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన సూచనలపై సోమవారం రామగుండం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మనోజ్ కుమార్ గుప్తా బృందం జమ్మికుంట రైల్వే స్టేషను సందర్శించింది. కొత్తపల్లి- జమ్మికుంట పట్టణాన్ని అను సంధానించే ఫుట్ ఓవర్ సౌకర్యం లేక గ్రామస్తులు అదనంగా మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఫలితంగా గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్న తీరును అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో ఈ మేరకు స్థల పరిశీలనకు వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు స్థానిక బిజెపి నాయకులు, కొత్తపల్లి గ్రామస్తులతో సమస్యపై చర్చించి అనువైన స్థల పరిశీలన చేశారు. ఫుట్ ఓవర్ తో పాటు కొత్తపల్లి వైపు టికెట్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎస్కలేటర్ సౌకర్యం కల్పించాలని కోరగా అధికారులు తదనుగుణంగా మ్యాపు సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. జమ్మికుంట రైల్వే స్టేషన్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలతోపాటు ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, అదేవిధంగా బావుపేట ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రతిపాదనలు రూపొందించిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకై తయారుచేసిన ప్రతిపాదనలు అందజేయనున్నట్టు వివరించారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ను కలిసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ ,మోతే స్వామి, ఇటికాల స్వరూప, పల్లపు రవి, నిరుపారాణి, స్వరూప ఇనుగాల రత్నాకర్, రాకేష్ ఠాకూర్, గుర్రం పరుశు రాం లతోపాటు కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం పాషా ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కోర్సు

**-కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్**



**జమ్మికుంట, మార్చి 3 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ ,పీజీ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్వర్యంలో విద్యా ర్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్ కోర్సును కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో కంప్యూటర్ విద్యకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. నెల రోజుల పాటు కళాశాలలోని విద్యార్థి ని విద్యార్థు లందరికీ ఎమ్మెస్ వర్డ్, ఎంఎస్ ఎక్సెల్ పవర్ పాయింట్ వంటి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, కంప్యూటర్ విభాగం ఇంచార్జీ కిరణ్ కుమార్ , అధ్యాపకులు డా. పీ సుమ్మ, డా. రవి ప్రకాష్ రావు, ఎస్ రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేస్తే జైలు శిక్ష , జరిమానా

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్**




**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3(నినాదం న్యూస్):** లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, ప్రోత్సహించిన, మూడేళ్లు జైలు శిక్ష, రు.50 వేలు జరిమానా విధించబడునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 52 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 5 ప్రభుత్వ ఆధీనంలో, 47 ప్రైవేట్ సెంటర్లు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి సారించాలని, పరీక్షలు చేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లు వైద్యుల వివరాలు, స్కానింగ్ పరికరాల వివరాలు ఆన్లైన్లో పి.సి.పి.ఎన్.డి.టి.లో నమోదు చేయాలని, స్కానింగ్ గదిలో ఎలాంటి ఫొటోలు ఉండకూడదని, స్కానింగ్ చేయించుకునే వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా 5 స్కానింగ్ సెంటర్లు అనుమతించడం జరిగిందని తెలిపారు. పుట్టబోయేది ఆడ బిడ్డ, మగ బిడ్డ అని అడుగవద్దని, ఇది చట్ట రీత్యా నేరమని పేర్కొన్నారు. భ్రూణహత్యలను ఆపేద్దాం - ఆడపిల్లను కాపాడుకుందామని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం - బ్రతకనిద్దాం - చదవనిద్దాం - ఎదగనిద్దామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధంపై నడుము బిగించాలని, అవగాహన కల్పించాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే 9440586982 నంబర్లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్ష నిరోధం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

## ర్యాగింగ్ కలకలం

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3(నినాదం న్యూస్):**
బెల్లంపల్లిలోని సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో సోమవారం ర్యాగింగ్ వ్యవహారం కలకలం సృష్టించింది. ఇంటర్ విద్యార్థులు ఎనిమిదవ తరగతి విద్యార్థిని సిగరెట్ తాగాలని ర్యాగింగ్ చేశారు. ఈ విషయమై పదో తరగతి విద్యార్థి ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ఇంటర్ విద్యార్థులు కోపంతో ఫిర్యాదు చేసిన పదవ తరగతి విద్యార్థుని చితక బదారు. దీంతో పాఠశాల వద్ద కు తల్లిదండ్రులు రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వచ్చి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. దాడి చేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్):** నస్పూర్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని నస్పూర్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నస్పూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

## మల్క కొమురయ్య గెలుపు

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్):**
కరీంనగర్-నిజామాబాద్-మెదక్-అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరు విజయం ఎవరికి వరిస్తుందో అన్న ఉత్కంఠకు తెరపడింది. బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఘన విజయం సాధించారు. ఆయనకు 12,959 ఓట్లు పోలయ్యాయి. దీంతో బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ

**- స్పాట్‌లోనే ముగ్గురు మృతి**
**- రాంపూర్ అటవీ ప్రాంతంలో ఘటన**
**- మూడు కుటుంబాల్లో నెలకొన్న విషాదం**







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. భూపాలపల్లి మండలం రాంపూర్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో నల్ల గుంట మీనాజీ పేటకు చెందిన కొమ్మిడి నరసింహారెడ్డి (33) , పింగిలి రవీందర్ రెడ్డి (45), పంబాపూర్ గ్రామానికి చెందిన సతీష్ లు ఈ ఘటనలో మృతి చెందారు. నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి ఇద్దరు కలిసి పెద్దాపూర్ దగ్గర పెర్కపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పంబాపూర్ నుంచి సతీష్ భూపాల్ పల్లి వెళ్తుండగా ఎదురెదురుగా రాంపూర్ అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు ఒక్కసారే మరణించడంతో ఆయా కుటుంబాలలో విషాదం నెలకొనగా, స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

### కోటపల్లి లో గొలుసు దందా

## మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు తరలింపు



**చెన్నూర్ ఫిబ్రవరి, 3 ( నినాదం న్యూస్ ):**
కోటపల్లి మండలం సరిహద్దును ఉన్న మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో మద్యపాన నిషేధం ఉంది. ఇదే అదునుగా భావించి కొందరు కోటపల్లి మండలంలోని వెంచపల్లి, సూపాక, జనగామ, ఆలుగామ, పుల్లగామ, సిర్స, అన్నారం, అర్జునగుట్ట గ్రామాల మీదుగా మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు మద్యాన్ని తరలిస్తున్నారు. మరోపక్క కోటపల్లి మండలంలోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ కు సమీపంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిసాయి.. లిక్కర్ షాపులోని మద్యాన్ని తెలంగాణ ప్రజలు తాగేది తక్కువ మహారాష్ట్రకు సరఫరా అయ్యేది ఎక్కువ. అందువల్లనే కోటపల్లి మండల కేంద్రానికి మంజూరైన రెండు బ్రాందీ షాపులలో ఒక దానిని పారుపల్లి గ్రామానికి తరలించి అక్కడి నుంచి సరిహద్దున ఉన్న బెల్ట్ షాపులకు మరియు మహారాష్ట్రకు అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యాన్ని రెట్టింపు ధరలకు విక్రయిస్తూ అక్రమార్కులు కోట్లల్లో జేబులు నింపుకుంటున్నారు.అధికారులకు మద్యం సరఫరా విషయం తెలిసినా పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తతంగం అంతా ఎక్సైజ్, పోలీస్ అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెళువెత్తుతున్నాయి..సరిహద్దు గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా నిర్లక్షం వహించడం వెనుక అంతరార్థం ఏమిటో అర్థం కావడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బెల్టు షాపుల వల్లనే యువత మద్యానికి బానాసై రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయ ని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ మద్యం దందా మొత్తం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రతి నెల ఎక్సైజ్, పోలీస్ శాఖ వారికి మద్యం దుకాణాదారులు, అక్రమార్కులు ముడుపులు అప్ప జెప్పుతుండడంతోనే చూసీచూడనట్టు వ్యవహరిస్తు న్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి..

## మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను ఆదర్శంగా తీసుకొని మహిళలు అత్యున్నతమైన స్థాయికి ఎదగాలని సూచించారు. సమాజంలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలైన ఎదుర్కొని మహిళలు వారి జీవిత ఆశలను నెరవేర్చుకోవాలని కోరారు. అన్ని వర్గాల బాలికలకు, మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని చెప్పారు. బాల్య వివాహాల చట్టం, ఫోక్సో యాక్ట్, బాల కార్మికుల చట్టం, మోటారు వెహికల్ చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఉచిత న్యాయ సలహాలు కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, డిప్యూటీ లార్డ్స్ జీ.ఉత్తరయ్య, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ మిర్చి బోర్డు ఏర్పాటు చేయండి

**-మిర్చి క్వింటాల్ కి ఇరవై వేలు కనీస మద్దతు ధర ప్రకటించండి**

**-త్వరలో మిర్చి రైతుల సమస్యలపై ప్రభుత్వ పెద్దలను కలుస్తా**

**-జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ సాంబశివరెడ్డి**



**మంగపేట, మార్చి 03 ( నినాదం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా మిర్చి రైతులను ఆదుకునేందుకు జాతీయ మిర్చి బోర్డు ఏర్పాటు చేసి క్వింటాల్ ఎండు మిర్చి ఇరవై వేలు కనీస మద్దతు ధర నిర్ణయించి, నేరుగా రైతుల వద్ద నుండి ప్రభుత్వమే మిర్చి కొనుగోలు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ గడచిన పది రోజులుగా మిర్చి ధర భారీగా పతనం కావడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో మిర్చి రైతుల సమస్యలు తెలుసుకుని వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు స్పైసెస్ బోర్డు అధికారులతో మాట్లాడానని, ఈ ఏడాది మార్చి నెలాఖరుకి మిర్చి ధర పెరగవచ్చునని కేంద్ర వాణిజ్య శాఖ అంచనా వేస్తోందన్నారు. ఎకరా మిర్చి సాగుకు సుమారు మూడు లక్షల రూపాయల వరకు పెట్టుబడి వ్యయం అవుతుందని, మార్కెట్లో క్వింటాలుకు పదమూడు వేల లోపు మాత్రమే ధర లభించడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో మిర్చిని పెద్ద ఎత్తున సాగు చేస్తున్నందున కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు తరహాలో వరంగల్ కేంద్రంగా జాతీయ మిర్చి బోర్డు మంజూరు చేయాలని, మిర్చి బోర్డు ద్వారా మిర్చి సాగుకి అవసరమైన అనేక రకాల రాయితీ పథకాలను అమలు చేయడంతో పాటు క్వింటాల్ ఎండుమిర్చి ఇరవై వేలు గా నిర్ణయించి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా నేరుగా ప్రభుత్వమే మిర్చి బోర్డు నుండి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సాంబశివరెడ్డి కోరారు. ప్రస్తుత సీజన్ లో మార్కెట్ పరంగా మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి, గవర్నర్, రాష్ట్ర, కేంద్ర మంత్రులను కలిసి వారి దృష్టికి తీసుకు వెళ్తానని సాంబశివరెడ్డి తెలిపారు. మిర్చి రైతుల సమస్యలు మార్కెట్ ఒడిదుడుకులపై ఇప్పటికే జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మూడు పర్యాయాలు తన నివేదికను భారత ప్రభుత్వం కామర్స్, ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖకు అందజేసిన విషయాన్ని సాంబశివరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి




**వనపర్తి ప్రతినిధి, మార్చి 3 (నినాదం న్యూస్)** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం



**పెద్దపల్లి,మార్చి03(నినాదం న్యూస్):**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం వేడుకలను స్థానిక ఆర్య వైశ్య భవన్ లో అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ మరియు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రముఖ అక్షర గణిత అష్టావధాని పుల్లూరి ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు, పాఠశాల లక్ష్యాలు, పోషకుల ప్రోత్సాహం తదితర అంశాలను పాఠశాల వార్షిక నివేదిక రూపంలో చదివి వినిపించారు.అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ మానవ జీవితంలో గణితం అనేది చాలా ముఖ్యమైన భాగమని, అది మన జీవితంతో అనుసంధానించబడి ఉందని అన్నారు. విద్యార్థి జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలు ఏదైనా పదం లేదా వాక్యం చెప్పగానే అందులోని అక్షరాల సంఖ్యని ఠకీమని చెప్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా గత 18 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తూ ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది, వారికి ఉజ్వల భవిష్యత్ ని అందించడంలో మాకు సహాయ సహకారాలు అందిస్తున్న పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటకం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. విద్యార్థులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు వీరి సృజనాత్మకతకు అద్దం పట్టాయి. ప్రతి నృత్యం ఉత్సాహాన్ని నింపింది, ప్రతి పాట హృదయాలను హత్తుకుంది. నాటిక ద్వారా సామాజిక సందేశాన్ని అందించారు. క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు మంత్రముగ్ధమైన వాతావరణాన్ని సృష్టించాయి. విద్యార్థుల ప్రతి అడుగులోనూ అద్భుతమైన శ్రమ, నైపుణ్యం కనిపించాయి. కార్యక్రమం చివర్లో ప్రిన్సిపాల్ విజయ్ గారు, విద్యార్థినీ విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ వేడుక విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో రజియుద్దీన్, లింగేశ్వర్, సృజన, స్రవంతి, రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో అవగాహన




**మంథని టౌన్ మార్చి 03 (నినాదం న్యూస్ )**
మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మానవుని పురోగతిలో విజ్ఞాన శాస్త్రం అతి ప్రాముఖ్యత కలిగి ఉందని ప్రతి దశలో అది అంతర్భాగంగా ఉండి విజ్ఞాన పెంపుదలకు, సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జై కిషన్ ఓజ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ సిద్ధి వీరేశం మాట్లాడుతూ నిత్య జీవితంలో మనకు కనిపించే అనేక మొక్కలు ఔషధ గుణాలు కలిగి ఉన్నవని వాటి యొక్క ఉపయోగాలు తెలుసుకొని వాడు కున్నట్లయితే మెడిసిన్స్ కు ప్రత్యామ్నాయం అవుతాయని అనేక రకాల మెడిసిన్స్ అన్నీ కూడా వివిధ రకాల మొక్కలలోని వివిధ భాగాల నుండే తయారు చేస్తారనితెలిపారు.భారతీయ పురాతన ఆయుర్వేదం మొక్కల గురించి ఇంతకుముందే తెలిపిందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. మరొక అతిథి ప్రొఫెసర్ వీరబ్రహ్మం కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విషయ సమపార్జన కోసం పరిశోధన కీలకమని పరిశోధన వల్ల అనేక రకమైన కొత్త విషయాలను మానవాళికి ఉపయోగపడే విధంగా విజ్ఞాన శాస్త్రం తెలియజేస్తుందని ఆయన తెలిపారు. అనంతరంఉపన్యాస, వ్యాసరచన, క్విజ్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# ఏటీసీతో ఉపాధి అవకాశాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి3 (నినాదం న్యూస్) :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ తో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడు తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో, మంచిర్యాల పట్టణంలోని ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఆధునిక రంగాలలో అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా వివిధ అత్యాధునిక సాంకేతికత కోర్సులను అందించడం జరుగుతుందని, వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.





# యాసంగి పంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

- వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో లోటు రాకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం):** యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలకు సాగునీరు అందించండి

- మాజీ మంత్రికొప్పుల



**ధర్మారం, మార్చ్3 (నినాదం న్యూస్) :** మండలంలోని నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో ఈ రోజు ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయించడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అంజయ్య
- హెల్ప్ లైన్ నెంబర్ 9440816012

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి3 (నినాదం న్యూస్):** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రానే వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం నుంచి జరగనున్నాయి. ఇందుకోసం పకడ్బందీగా ఎర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అంజయ్య పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులను 30 నిమిషాల ముందు నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించేది లేదని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ కోసం 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం 4,965 మంది, ఓకేషనల్ 935, ద్వితీయ సంవత్సరం 5,625 మంది, ఓకేషనల్ 1015మంది విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై



కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకున్న డైరెక్ట్ గా హాజరు కావచ్చు అని తెలిపారు. ఆర్టీసీ అధికారుల సైతం పరీక్ష సమయంలో బస్సులు నడిచేలా చర్యలు తీసుకోనున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ ఇతరాత్ర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. కేంద్రాల్లో విధుల నిర్వహించే ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది సెల్ ఫోన్లను పరీక్ష కేంద్రాల ప్రాంగణంలో వినియోగించకుండా ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాల చుట్టుప్రక్కల జిరాక్స్ దుకాణాలు మూసి వేయాలని అధికారులు తెలిపారు. విద్యార్థులను ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన వసతులతో పాటు గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా ఉన్నతాధికారుల కార్యాలయాలకు లింక్ చేశారు. ఈ మూడు గంటలు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్తు శాఖ అధికారులను ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మార్గ దర్శకాలు జారీ చేశారు.

## నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే

# ఆసుపత్రులకు అనుమతులు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి ప్రతినిధి మార్చి3 (నినాదం న్యూస్) వైద్య ఆసుపత్రులు, డయఝ్నస్టిక్ సెంటర్లు నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వనపర్తి జిల్లాలో కొత్తగా ప్రైవేట్ ఆసుపత్రులు, డయఝ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ ఆసుపత్రులు నెలకొల్పేందుకు అనుమతుల కొరకు పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తులో పొందుపరచిన విషయాలు, ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలు, డాక్టర్ల వివరాలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. క్లినికల్ యాక్ట్ ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న వాటికి అనుమతులు మంజూరు చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, డిఎస్పీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను



దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.

# హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్




వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది.

# ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే



పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

# ఎన్టీఆర్ సినిమాకు డ్రాగన్ టైటిల్..?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రీసెంట్ గా దేవర సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేసిన సినిమా దేవర. దేవర సినిమా రిలీజ్ అయిన తర్వాత ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ లో ఉన్నారు. ఎక్కడ చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. రాజమౌళి సినిమా తర్వాత ఎక్కడ ఫ్లాప్ పడుతుందో అని అభిమానులు ఆందోళన పడ్డారు. కానీ దేవర సినిమా హిట్ అవ్వడంతో పాటు భారీ కలెక్షన్స్ కూడా సొంతం చేసుకుంది. గత ఏడాది సెప్టెంబర్ 27న దేవర సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకుంది.. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా దాదాపు రూ. 550కోట్ల వరకు కలెక్ట్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ వరుసగా సినిమాలను లైనప్ చేశారు. దేవర సినిమా రెండు భాగం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మొదటి భాగం విడుదలై బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఇప్పుడు సెకండ్ పార్ట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్. అలాగే ఈ సినిమా తర్వాత బాలీవుడ్ లో వార్ 2లో నటిస్తున్నాడు తారక్. స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి ఈ సినిమాలో తారక్ నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాలో తారక్ నెగిటివ్ రోల్‌లో కనిపిస్తారని టాక్ వినిపిస్తుంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోనూ ఎన్టీఆర్ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. కేజీఎఫ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రశాంత్ నీల్ ఆ తర్వాత సాలార్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. సలార్ సినిమాను ప్రశాంత్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నడు. ఇక ఈ సినిమాలతో పాటు ఎన్టీఆర్ తో సినిమాను కూడా అనౌన్స్ చేశాడు. ఈ సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఈ మూవీ పై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా గురించి ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

# నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్



ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు.ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు. అయితే సినిమాలకి కాస్త దూరంగా ఉంటున్న కిమ్ శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర ఫొటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ప్రస్తుతం కిమ్ శర్మ వయసు 44 ఏళ్లు వయస్సు ఉంటుందని, ఈ వయసులోనూ ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను కట్టిపడేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైన ఈ వయస్సులోను కిమ్ శర్మ ఇలా రెచ్చగొడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# హీరోయిన్‌గా మారిన చైల్డ్ ఆర్టిస్ట్



సినీరంగంలోకి బాలనటీనటులుగా అడుగుపెట్టి అడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకున్న తారల గురించి చెప్పక్కర్లేదు. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకున్నారు. అతి తక్కువ సమయంలోనే ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. కానీ ఆ తర్వాత చదువుల కోసం సినిమాలకు దూరమై.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. తెలుగు కంటే ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ సినిమాతో ఆమెకు మరింత గుర్తింపు వచ్చింది. ఆమె మరెవరో కాదు.. యువీనా పార్థవి. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే కోలీవుడ్ స్టార్ హీరోస్ అందరి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసింది. అమాయకపు మాటలు, అల్లరి చేష్టలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. చదువుల కోసం చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న యువీనా.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు కథానాయికగా వెండితెరపై సందడి చేస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది యువీనా. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోస్, ట్రెడిషనల్ పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు క్రేజీ ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన ఈ అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో నెట్టింట అరాచకం సృష్టిస్తోందంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది యువీనా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741